SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం | విజయవాడ | శనివారం | 3-4-1971 | Regd. R No. 506 | THE ANDHRA PATRIKA | పుటలు 58 | వెల 3 | 6 పుటలు 15 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

దినాజ్‌పూర్, రంగ్‌పూర్ సహా 6 పట్టణాలు బంగ్లా సేనల వశం

పశ్చిమపాకిస్తాన్ సైనికుల లొంగుబాటు: ఢాకా, రాజషాహీలలో తీవ్ర పోరాటం

సిల్హెట్ జిల్లాలో గస్తీ కేంద్రాలపై విమోచన దళాల విజయం: పాక్‌చే గెరిల్లా దళాల వినియోగం

రాయ్‌గంజ్, (పశ్చిమ దినాజ్‌పూర్) ఏప్రిల్ 2 : బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులు ఇప్పుడు దినాజ్‌పూర్, రంగపూర్, బోగూరా, కుష్టియా, మైమెనసింగ్ సిల్హెట్‌లను పూర్తిగా వశపరచుకొన్నారని సరిహద్దుకు అవల నుంచి అభిజ్ఞ వర్గాల ద్వారా ఇక్కడకు వార్తలు అందాయి.

నిన్నటి పాక్ ముమ్మొన దాడులలో తీవ్రముగా నష్టపడినప్పటికీ మేము నిన్నవ దళాలు పుంజుకొని అధికార పైన్యాల పంచి చాలా స్థావరాలను తిరిగి ఆక్రమించుకుంటున్న దశలో పశ్చిమ పాకిస్తాను విమాన దాడులను అధికతరం చేయటమేగాక గెరిల్లా సేనలను కూడా రంగంలోకి దింపినది. ఈ గెరిల్లా సేనలను వాస్తవానికి బెలూచిస్తాన్‌లో ఉద్యమాలనణచివేయడానికి చేశారు కాని, బంగ్లాదేశ్ ప్రజా ఉద్యమంపైకి వీరిని నేడు ఉరికించారు.

పాక్ దాడులు ఇంత విద్వాక్షిణ్యంగా ఉన్న పృష్ఠభూమిలోకూడా యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితిని మెరుగుపరచేటందుకు అవాలీలగా వాలంటీర్లు తీవ్రమైన కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది.

విమోచనోద్యమానికి ప్రజల పూర్తిమద్దతు ఉన్నదనటానికి సాక్ష్యముగా సింహగూర్‌లిల్ గ్రామములో ఇండ్లపై జెండాలు మించిన బంగ్లాదేశ్ పతకాలు కానవస్తున్నాయి.

విమోచన దళాలు సిల్హెట్ జిల్లాలోని మవుల్వీబాజార్ అనే పట్టణాన్ని రైల్వే హెడ్‌క్వార్టర్ ఉన్న నగరమైన సమోర్నోలీ నేడు ఆక్రమించుకున్నాయి. ఈ పోరాటాలు చిట్ట

మిగతా 3 వ పేజీలో

'పార్లమెంటులో 60 శాతం సీట్లు న్నా ఎక్కువ ఏపార్టీకీ రాకూడదని రాజ్యాంగం పరిస్తే బాగుంటుంది .'

లోక్‌సభ సమావేశం నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : లోక్‌సభ సమావేశం నేటి రాత్రి కాల నిర్ణయం లేకుండా వాయిదాపడింది.

అయిదవ లోక్‌సభ ప్రథమ సమావేశం రెండు వారాలపాటు కొనసాగింది.

ఎజెండాలో ఉన్న విషయాలన్నింటినీ పూర్తి చేయడానికి సమావేశం నేడు అదనంగా 150 నిముషాలపాటు కొనసాగింది.

కొత్త కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సభలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 2: కొత్త కాంగ్రెసు అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశాలో రేపు శ్రీ దామోదరం సంజీవయ్యను అధ్యక్షునిగా ఎన్నుకుంటారు.

తూర్పు బెంగాల్ ఉద్యమం పై పార్లమెంటు తీర్మానాన్ని బలపరిచే తీర్మానం కూడా రేపటి ఎ. ఐ. సి. సి. లో చర్చింపబడుతుంది.

నేటి కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: రేపు ఇక్కడ (పార్లమెంటు భవనాన్ని) ఎ. ఐ. సి. సి. (కొత్త) సమావేశం జరుగుతుంది కార్యక్రమం వివరాలు: ఉదయం 8.30 గంటలకు— పతాకావిష్కరణ, 9 గంటలకు ఎ. ఐ. సి. సి. సమావేశం, మధ్యాహ్నం 3 గంటలకు— మహిళా సభ, సాయంత్రం 4 గంటలకు ఎ. ఐ. సి. సి. సమావేశం.

—:o:—

బంగ్లాదేశ్‌కు ఆయుధ సప్లయిదార్లు

నిరాధారమని రాజ్యసభలో మంత్రి ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిలు 2: బంగ్లాదేశ్‌లోని స్వాతంత్ర్య యోధులకు భారత దేశం ఆయుధాలు సప్లయి చేస్తున్నదన్న వార్త నిరాధారమని నేడు రాజ్యసభలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ హోంమెహతా ప్రకటించారు.

పాక్ లాహోర్ రేడియో కేంద్రం యీ వార్త ప్రసారం చేసింది. కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ విలేకరి యీ వార్త పంపాడని ఆ రేడియో పేర్కొన్నది. ఈ విలేకరి పై యిట్టి చర్య తీసుకోదలిచారని కూడా కొందరు సభ్యులు అడిగారు.

శ్రీ రాజనారాయణ్ మాత్రం బెంగాల్ స్వాతంత్ర్య యోధులకు ఆయుధాలు అందజేయాలి అని, పశ్చిమ పాక్ ఆక్రమణలో గల కాశ్మీర్‌ను విముక్తి చేయాలని కోరారు.

మరతుపాకులతో విద్యార్థుల కాల్చివేత

సిల్హెట్ జిల్లాలో పశ్చిమ పాక్ సైనికుల దురాగతం

షిల్లాంగ్, ఏప్రిల్ 2 : సిల్హెట్ జిల్లాలోని ఆంబార్కానా రోడ్‌పై పశ్చిమ పాకిస్తాన్ కమాండో దళాలు గత రాత్రి నూరుమంది నిరాయుధులయిన విద్యార్థులపై మరతుపాకులతో కాల్పులు జరిపాయని, 50 మంది విద్యార్థులు అక్కడి కక్కడే మరణించారని, ఇరువురు గాయపడ్డారని నేడిక్కడకు వార్త అందింది.

సిల్హెట్ జిల్లాలోని ప్రాంతాలలో రైలు, రోడ్డు సంబంధాలు నిర్బంధం అయినందున నిత్య ఆహారం కొరత ఏర్పడటంతో పశ్చిమ పాకిస్తాన్ సైనికులు తమంచి తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళం గస్తీ కేంద్రాలనాక్రమించుకొనేందుకు విరుచుకొని పడ్డారు. దాంతో భీకర సమరం జరిగింది. దాదాపు 300 మంది తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళ్ సిబ్బంది, పశ్చిమ పాక్ సైనికులు మరణించారు.

300మంది గిరిజనులు భారత్‌లో ప్రవేశం

షిల్లాంగ్, ఏప్రిల్ 2 : తూర్పు పాకిస్తాన్‌లోని సిల్హెట్ జిల్లా నుంచి సుమారు నాలుగువందలమంది ఖాసీ గిరిజనులు మేఘాలయలోని జైంతియా-జయింతియా కొండల జిల్లాలోనికి నిన్న ప్రవేశించారు.

—:o:—

పరిశ్రమ కార్మికుల కుటుంబ పెన్షన్

లోక్‌సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: పరిశ్రమలు, బొగ్గుగనులలో పని చేసే వారికి వర్తించే కుటుంబ పెన్షను పథకం బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

గత ఫిబ్రవరిలో రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సుకు మారుగా ఈ బిల్లు తెస్తున్నారు.

పరిశ్రమలలో పని చేసేవారికి సాంఘిక భద్రత ప్రయోజనం లో కేంద్రం ఆర్థికంగా పాల్గొంటుందని కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ పేర్కొన్నారు.

—:o:—

డాకానుంచి సమితి సిబ్బంది తరలింపు

ఉథాంట్ ఉత్తర్వు

అన్యరాజ్యసమితి, ఏప్రిల్ 2: ఢాకాలోని అన్యరాజ్యసమితి సిబ్బంది యావన్మందిని తరలించేందుకు సమితి ఉత్తర్వు జారీ చేసినట్లు నేడు ఇక్కడ ప్రకటన వెలువడింది.

ప్రధానకార్యదర్శి ఉథాంట్ ఈ ఉత్తర్వు జారీ చేశారని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

సమితి సిబ్బందిని తరలించేందుకు ఢాకాలోని సమితి శాశ్వత ప్రతినిధిని ఉథాంట్ రెండు వారాల క్రితమే అనుమతించారు. అయితే ఈ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చే అధికారాన్ని ఉథాంట్ ఆయనకు విడిచి పెట్టారు.



రాజభరణాల రద్దుకు ప్రభుత్వ కృత నిశ్చయం: ప్రధాని ప్రకటన

రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ ఆమోదం: మార్క్సిస్టుల వాకౌట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: మహారాజసంస్థానాధీశులరాజభరణాలను మధ్యయుగాలనాటిభూస్వామ్య తత్వానికి(ఫ్యూడలిజం)సంబంధించిన ఇతర అవశేషాలను నిర్మూలించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడులోక్‌సభలో పునరుద్ఘాటించారు.

పార్లమెంటు ఉభయ సభలలోను మార్చి 23 న చేసిన ప్రసంగానికి రాష్ట్రపతికి ధన్యవాదాలు సమర్పించే తీర్మానాన్ని నేడు లోక్‌సభ ఆమోదించింది.

సభ్యుల పూర్వ ధ్యేయాల నుద్య ఈ తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. అయితే జనసంఘం సభ్యుడు శ్రీ హనుమంచందా కచ్చాయ్ ఒక్కరు మాత్రం ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగంపై సభలో జరిగిన చర్చకు శ్రీమతి ఇందిరాగాంధి జవాబిస్తూ, ఎన్నికలలో తమకు కలిగిన ఘన విజయాన్ని తాము సాధించిన ఫలితంగా గాక, తమకు కలిగిన అవకాశంగా అభివర్ణించారు. రాష్ట్రపతి ప్రసంగంలో సూచించిన ప్రభుత్వ చర్యలను జాతీయ కార్యక్రమంగా రూపొందించవలసి ఉన్నదన్నారు. ఈలోగా ఈ కార్యక్రమాన్ని మెరుగు చేయడానికి సూచనలనే నిర్మాణాత్మక విమర్శను ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు.

మార్క్సిస్ట్ సభ్యుల వాకౌట్

ప్రధాన తీర్మానాన్ని వోటుకు పెట్టడానికి ముందు శ్రీ ఎ. కె. గోపాలన్ నాయకత్వంలో మార్క్సిస్ట్‌పార్టీ సభ్యులు సభనుండి బయటికి వెళ్లిపోయారు.

ఈ తీర్మానానికి ప్రతిపాదించబడిన సవరణలన్నీ నిలిచిపోయి సభాపతి వోటింగుకు పెట్టవలసిన నిరవధికగా వీరు వాకవుట్ చేశారు. ఈ సవరణలను సభవారు నిరాకరించారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ఒక అభ్యంతరం లేవదీస్తూ, తన తీర్మానాన్ని ప్రత్యేకంగా వోటింగుకు పెట్టాలని కోరే హక్కు సభ్యునికి ఉంటుందన్నారు. కాని సవరణలను వోటింగుకు పెట్టడానికి ముందే గాని, ఆ తర్వాత అలా చేయలేదని సభాపతి పేర్కొన్నారు.

కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని కూడా శ్రీమతి గాంధి చెప్పారు. దీని సమగ్ర తయారీకి, నిర్మాణానికి ఉపకరణాలు సంబంధి కంపెనీతో ఒప్పందాలపై ఇది ఎలాంటి సంతకాలు జరిగాయి. రు. 48.40 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు అంచనాతో పూర్తి అవుతుంది. 1971—72 బడ్జెట్‌లో అందుకు రు. 3 కోట్ల కేటాయింపు చేశారని తమ చెప్పారు.

ప్రతిపక్ష సభ్యుల విమర్శలు: శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, లోక్‌సభ ఎన్నికలలో తమ పార్టీకి ప్రజలు అఖండ మెజారిటీతో కొత్త శకంలో ప్రవేశించారు. కనుక పురోగమించవలసిన భారం చాలా ఉన్నదని, పాలిస్తే తమ పార్టీ ఎన్నికల ప్రణాళికా యిదార్థ విషయాలలో కూడినదన్నారు. జన సంఘం, స్వతంత్రపార్టీలను త్రోసివుచ్చడంలో ప్రజలు తమ విరక్తత చూపారన్నారు.

తమ పార్టీ కొత్త చిహ్నాన్ని గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ, ఆవుదూడ గుర్తు మతసంబంధమైనదికాదని, గ్రామీణ, పట్టణ

మిగతా 5 వ పేజీలో

పోస్టల్ రేట్లు పెంచే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 వచ్చే నెలా ప్రవేశపెట్టే మామూలు బడ్జెట్ ప్రతిపాదనలలో పోస్టల్ రేట్లు పెంచబడుతున్నదని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ నిబ్బందికి తాత్కాలిక మోయిం మంజూరు వల్ల పెరిగిన ఖర్చుల దృష్ట్యా పోస్టల్ రేట్లను పునఃపరిశీలన చేయడం జరుగుతున్నదని కమ్యూనికేషన్, సహాయ మంత్రి శ్రీ పీలూసింగ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. కె. మెహతా, శ్రీ సుందరమేనన్ పిటిషన్ల ప్రశ్నకు మంత్రి గ్రామీణాలకంగా సమాధానమిస్తూ తపాలా శాఖకు 1970—71 లో 6.46 కోట్ల రూపాయలు 1971—72 లో 17.2 కోట్ల రూపాయలు నష్టం రాగలదని భావించబడుతున్నదని లాభం, నష్టం లేని పద్ధతిపై ఆ శాఖ నడవాలని తంతి తపాలా రేట్ల దర్యాప్తు సంఘం సిఫార్సు చేసిందని చెప్పారు.

—:o:—

మళ్లీ రూపాయి విలువ తగ్గింపు జరగదు

లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: భారత రూపాయి విలువను ఇంకా తగ్గించే ప్రతిపాదన ఏ లేదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రతమూలంగా తెలియజేశారు.

అజయ్‌ముఖర్జీ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

పశ్చిమ బెంగాల్ కొత్త ప్రభుత్వంలో ఏడు పార్టీలకు ప్రాతినిధ్యం: 3 పార్టీలనుంచి మద్దతు

కలకత్తా, ఏప్రిల్ 2 : పశ్చిమ బెంగాల్‌లో శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నాయకత్వాన ఏర్పడిన మార్క్సిస్టేతర ప్రజాస్వామ్య మిశ్రమ మంత్రివర్గం నేటి మధ్యాహ్నం రాజభవన్‌లో నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో పదవీ ప్రమాణ స్వీకారం చేసింది.

పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ఎస్. ఎస్. ధావన్ శ్రీ ముఖర్జీచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మిశ్రమ సంఘటనలో ఈ క్రింది పార్టీలు భాగస్వామ్య పక్షాలుగా వున్నాయి: కొత్త కాంగ్రెస్, బంగ్లా కాంగ్రెస్, సి. పి. ఎం, ఫార్వర్డ్ బ్లాక్, సంస్థా కాంగ్రెస్, గూర్ఖా లీగ్, సుబ్సిడెంట్, సి. ఎస్. పి., ఎస్. ఎస్. పి. తిరుగుబాటు వర్గం, పి. ఎస్. పి. తిరుగుబాటు వర్గం. అయితే సి. పి. ఐ., ఫార్వర్డ్ బ్లాక్, సంస్థా కాంగ్రెస్‌లు ప్రభుత్వంలో చేరకుండా బయట వుండి ప్రభుత్వానికి బలపరుస్తాయి. మిగిలిన పార్టీలకు మాత్రం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వుంటుంది.

20 మంది మంత్రులతో 5 గురు సహాయ మంత్రులు కూడా ప్రమాణాలను స్వీకరించారు.

మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ విజయకుమార్ బెనర్జీ, కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్, పలువురు సీనియర్ అధికారులు, హైకోర్టు న్యాయమూర్తులు, దౌత్య ప్రతినిధులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఉత్తరప్రదేశ్‌లో శ్రీ కమలాపతి త్రిపాఠి మంత్రివర్గము లోనికి 40 తీసిన నిర్యాతులుంది ఎవరు మంత్రి వర్గ సభ్యులను గురించి శ్రీ త్రిపాఠి ప్రధాని శ్రీమతి గాంధితో సంప్రదింపులు జరుపుతున్నారు.

పాకిస్తాన్‌లో అంతర్యుద్ధ నివారణకు ప్రయత్నం

అత్యున్నతస్థాయిలో నచ్చచెప్పేకృషి: పాక్ సైన్యం అత్యాచారాలపై సోవియట్ పత్రికల విమర్శ

మాస్కో, ఏప్రిల్ 2 : తూర్పు బెంగాల్ సంఘటనలపై సోవియట్ యూనియన్ తన ధోరణిని అత్యున్నతస్థాయిలో పాకిస్తాన్‌కు అప్పుడే తెలియజేసిందని, అంతర్యుద్ధాన్ని విరమించవలసిందిగా నచ్చచెప్పేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ తెలియవచ్చింది.

ఈ రోజు యువ కమ్యూనిస్టుల పత్రిక కొమిసొమోల్‌స్కయా ప్రావ్దా, సోవియట్ ట్రేడ్‌యూనియన్ పత్రిక ట్రుడ్ తొలి సారి తూర్పు బెంగాల్ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ పాకిస్తాన్ సైన్యం పట్ల విరక్తుణ్ణాన్ని, దురుద్దేశ్య కాండను గర్హించాయి.

తూర్పు బెంగాల్‌లో సైన్యం అత్యాచారాల పట్ల ఈ రెండు పత్రికలు సోవియట్ ప్రజల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ ప్రస్తుత సంక్షోభం సరిహద్దుకు రాజకీయ పరిష్కారం కనుగొనాలని సూచించారు.

పాక్ సైన్యం దురుద్దేశ్య కాండ పట్ల విభ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆ దురుద్దేశ్య కాండ ఏ మేరకు కొనసాగుతున్నదో సోవియట్ పాఠకులకు సూచన ప్రాయంగా తెల్పేందుకు కొమ్‌సొమోల్‌స్కయా ప్రావ్దా, అవామీలీగ్ నాయకులు షేక్ ముజిబుర్ రహ్మాన్ జాతి హత్య అన్న పదాన్ని వినియోగించక తప్పింది రాదని పేర్కొన్నది.

కమ్యూనిస్టు పార్టీ 24 వ మహాసభ సోవియట్ ఆందోళనకు, నేడు విధానాలు చర్చిస్తున్న తరుణంలో తూర్పు బెంగాల్‌లో రక్తపాతాన్ని నిలుపుదలచేయవలసిందిగా సోవియట్ యూనియన్‌కు భారతదేశంపిలుపు చేరుకోవలసిందే వెబుతోంది ఈ వ్యాఖ్యలో సోవియట్ రాజధానిలోని దౌత్య వర్గాల వారికి ఆందోళన కలిగించాయి.

"తూర్పు బెంగాల్‌లో సైన్యం అత్యాచారాలు గూర్చి ఇతర వార్తలు అందుతున్నాయి. సోవియట్ ప్రజలు ఇది తీవ్ర ఆందోళన పరిస్తున్నారు అని కొమ్‌సొమోల్‌స్కయా ప్రావ్దా వ్యాఖ్యానించింది.

"ఇప్పుడు ఏర్పడిన సంక్షోభాన్ని రాజకీయ పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలి. విదేశీ పత్రికలు పేర్కొనే అంతర్యుద్ధం సంభవించినట్లయితే అది ఆ పత్రిక తెల్పింది.

"తూర్పు పాకిస్తాన్‌లో ఇంతటి యుద్ధం పోరు రక్తం పారుతున్నది అని కూడా అది వ్యాఖ్యానించింది.

"పశ్చిమ పాకిస్తాన్ సైన్యం పగలాలపై ఇతర జనసంకీర్ణ కేంద్రాలపై దారుణంగా బాంబులు ప్రయోగించింది. చెక్కు ప్రాంతాలలో సైన్యానికి ప్రజలకు మధ్య తీవ్ర పోరాటం జరుగుతున్నది. స్థానిక ప్రజల్లో టాంకులు, తదితర భారీ ఆయుధాలు ప్రయోగిస్తున్నారు అని ట్రుడ్ తెల్పింది.

ఒపెర్ వార్త పత్రిక "క్యాడ్" మరియు చిట్టగాంగ్‌లో కాల్పులు గూర్చి పంపిణీ వార్తలు ఉటంకిస్తూ పశ్చిమ పాకిస్తాన్ సైన్యం నరాలి పోరులు దిగజారిన కోపిందని పేర్కొన్నది.

సోవియట్ పత్రికలు విశేష వ్యాఖ్యానాలు గూర్చి ఇలా ఇతరత్రా అందిన వార్తలు అధికారంగావ్యాఖ్యలు చేయడం ఆసక్తికరమైన సంగతి. అంగీకృత తూర్పు బెంగాల్‌లో పరిస్థితి సోవియట్ యూనియన్‌కు ఆందోళన కలిగించాయి. ఇప్పటికే పరిస్థితి ఇంకా ఉధృతమైనట్లు కనిపిస్తోంది.

కమ్యూనికేషన్ల పునరుద్ధరణ కృషి

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 2 : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ యంత్రాంగం పనిచేసేటందుకు అనువుగా తూర్పు బెంగాల్ ఉత్తర వాయవ్య ప్రాంతాలలో కమ్యూనికేషన్‌లను నెలకొల్పుతున్నట్లు సరిహద్దుల మీదుగా అందిన విశ్వసనీయ సమాచారంద్వారా తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ రాజధానులు అత్యంత సాధ్యాలు కలిగిన బారిషాల్, సిల్హెట్, కుష్టియా మధ్య, మైమన్‌సింగ్, దినాజ్‌పూర్ రాజషాహి నగరాలు మధ్య సంబంధాలు ఏర్పడుతాయి.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వపు ప్రధానాధికారులు ఈ కమ్యూనికేషన్ ఏర్పాటు చేస్తారు. తాజాగా శ్రీ ముజిబుర్ రహ్మాన్ ఆదేశాలు ప్రకటించిన పిదపనే ఇలాంటి పనులు చేస్తారు కూడా ప్రకటించబడుతుంది అని కొలకత్తా సీ. టి. ఆ వార్తాసంస్థ కార్యాలయానికి ప్రధాన సెక్రటరీలో చెప్పారు.

కలకత్తా దూరం ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలు ప్రాంతాల కమ్యూనికేషన్‌లను మెరుగు పరుస్తున్నాయి.

తూర్పు బెంగాలులోని వాస్తవ స్థితి గతులను ప్రపంచానికి సరిగ్గా అందజేయాలనే ఉద్దేశంతో తాత్కాలిక ప్రధాన ప్రభుత్వంవారు ప్రజా సంబంధ శాఖాధికారి ఆదేశాలు ఇచ్చారు. ఆదేశాలు ఆ

మిగతా 3 వ పేజీలో

ఆంధ్రపత్రిక
"విరోధికృత్" నామ
ఉగాది సంచిక

ఆంధ్రపత్రిక "విరోధికృత్" నామ ఉగాది సంచిక ఉగాది పండుగకు ఎప్పటివలె అనేక అవర్ణనలతో, త్రివర్ణ చిత్రాలతో "విరోధికృత్" పంచాంగంతో కూడ సర్వాంగసుందరంగా వెలువడింది. మీ ప్రతికి మా స్టాల్ ఏజంటును సంప్రతించండి.

వెల రూ. 3-లు.

రిజిస్టరుపోస్టుద్వారా పంపుటకు అదనముగా 1 - 50 పంపవలెను.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

ది ఆల్ ఇండియా ఆర్యవైశ్యసమాజంవారిప్రకటన

రిజిస్ట్రేషను ఆఫీసు: 177, గోతమబుద్ధరోడ్, నుంగంబాక్కం, మద్రాసు—1

ఆర్య వైశ్య భవన్ బాగవత భక్తులు పెద్దయు తెలియ జేయుటం ఏమనగా, పై సమాజము వారు (తిరుపతి) తిరుమలలో జరుగు శ్రీవారి వసంతోత్సవ సమయమున పై సమాజమువారి రామాయణపారాయణము నందు 3—4—71 మొదలు 10—4—71 తేదివరకు జరుగు రథియాదాదస (శక సమారాధన) 3 రోజులు జరుగు నున్నది. అదియాదాదసము (శక సమారాధనము) అందరు విచ్చేయవలయునని కోరుచున్నాము. పై సమారాధనకొరకు ఏమైనాలుపంగాను సమాజం గురూప్రాంతము వంపించలేదు. విరాళము లొసంగు వారు పై అడ్రస్సుకు పంపించవచ్చును.

గౌరవ కార్యదర్శి — అధ్యక్షులు
వాకిళ్ల ఆనందం శెట్టి — జనమూర్తిభూషణం వాకిళ్ల వేంకట్ శెట్టి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ప్రాజెక్టు) డిపార్టుమెంట్

టెండరు నోటీసు నెం. 8/70-71

ఈ కింద సూచించిన పనులకు ఎక్కడ్కడ దాచిన విడిగా ఖరీదు చేసిన టెండర్లు, మొదటి తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్లు పద్దనుండి శ్రీ నాగార్జున సాగర్ కెనాల్సు సర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరు వారికి, గుంటూరులో వారి ఆఫీసునందు తేది 30—4—71 సాయంత్రం 4గంటల వరకు తీసికొనబడును.

పని పేరు	ధరావతు	కాంట్రాక్టు టెండరు	పెయ్యాలు ఖరీదు	కాంటరిమితి	ఖరీదు సెట్టుటాక్సు	మొత్తం
జమపూరు కాలువ (నాగార్జున సాగరు కుడికాలువ) కి. మీ 177.15 (పై 110.0. 160) వద్ద నుదక్షపక్కనిది మీద అప్లికేషన్లు కట్టుట	రూ. 1,60,000	3 సం. లు	50.00	1.50	51.50	

గమనిక: (1) శ్రీ నాగార్జున సాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరు వారివద్ద రు. 50,000-లు లమ్సంగ్ డిపాజిట్టు చేసి నిర్మితమైన తాండ్రపాడు వారు పైనుదహరించిన పనులలో 2.5 వ వంతు మాత్రమే చెల్లించవచ్చును.

(2) టెండరు ఫారములు ఒక్కొక్క సెట్టుకు సెట్టు టాక్సులో మరో పైనుదహరించిన రేటు ప్రకారము పొమ్ము చెల్లించి సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసు నుండి 15—4—71 ఆఫీసు పని చేయు దినములలో ఆఫీసు పని చేయు సమయములలో పొందవచ్చును. టెండరు పెయ్యాలు పోస్టుద్వారా పంపగోరువారు సెట్టు ఒక్కంటికి రు. 5—అదనముగా టెండరు పెయ్యాలు కొరకు ఇచ్చు అప్లికేషను ఫారములో పంపవలెను. ఏ కారణముననయినా పోస్టులో సంచిత పెయ్యాలు సరియైన కాలములో దరఖాస్తుదారునికి అందని ఎడల డిపార్టుమెంటుకు బాధ్యత ఉండదు. ఈ పొమ్ము ఎట్టి పరిస్థితులలో తిరిగి వాపసు చేయబడదు. టెండరు తీసికొను లోజన టెండరు ఫారములలందు తెలుపబడవు.

(3) టెండరు ఫారములకు దరఖాస్తులు తేది 7—4—71 లోగా ఆఫీసుకు చేరవలెను.

(4) టెండరు ఫారము ఖరీదు సే అండు ఎకౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, గుంటూరు వారి పేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని చెల్లించి సదరు డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారము కొరకు దరఖాస్తులతో పంపవలెను.

(సం.) పి. వి. రావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జునసాగరు కెనాల్సు సర్కిలు.

గుంటూరు—4
25—3—1971

మైసూరు ప్రభుత్వము

బ్రీఫ్ టెండరు నోటిఫికేషన్

ఈ క్రింద వివరించిన పనులకు ఒక్కొక్క దానికి విడిగా యాప్లికేషనులో పేర్కొనిదారు పూర్తి సంవత్సరము మరియు అడ్రసు గుర్తింపబడిన సీలువేసిన అయిటమ్ రేటు టెండర్లు నిర్ణీత కంట్రాక్టు ఫారములలో, వైస్రాయ్ పి.డబ్ల్యు.డి. యందు రిజిష్టరైయున్న కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. సదరు టెండర్లలో వారి రిజిస్ట్రేషన్ నెం. మరియు తరగతి కూడా వ్రాయవలెను. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నెం. 6 కెనాల్ డివిజన్, బళ్ళారి వారిచే తేది 9—4—1971 సా. 4 గంటలవరకు అందుకొనబడగలవు.

టెండర్లు అదే దినము, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే, సాధ్యమైనయెడల అనగా యుక్తమయినందు హాజరైయుండిన టెండరర్లు, లేక వారి ప్రతినిధులయెదుట తెరువబడును.

టెండరు షెడ్యూలు కాపీ ఒకటికి ఒక్కొక్కదానికి విడివిడిగా ఖరీదు రు. 5/—

క్రమ నెం.	పని పేరు	టెండరు కు పిలువబడిన పని విలువ రూ. లలో	పని పూర్తి చేయవలసిన కాలం	15శాతం నుండి 15శాతం వరకు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం	పిలువు నెంబరు
		రు			
1.	మూడు నుండి కాలి. పిరాయిదారులు 13 కి.మీటరు మొదలు 6 వ కి.మీటరు వరకు [మూడు నుండి పెద్ద పన్ను వరకు] లోని పిర్యాదు చేయుట 1 వ స్టేజి.	1,58,983	3973	24 నెలలు	3 క్లాస్ & అన్నవి	II వ పిలువు
2.	—do— రు 7 వ కి.మీ మొదలుకుని 11 వ కి.మీ వరకు [పిర్యాదు నుండి కాలి. పిర్యాదు చుట్టు—2 వ స్టేజి.	1,20,766	2269	డిటో	డిటో	డిటో
3.	బసవన్న పి పిర్యాదులో అన్నదాన సత్రం నుండి—Ch 5. 2-0వస్తు చుట్టు	9,400	235	3 నెలలు	4 క్లాస్ & అన్నవి	I వ పిలువు
4.	[illegible] నుండి [illegible] పిర్యాదులు 4000 మీ. [illegible] కాలువ నిర్మాణము.	26,443	662	6 నెలలు	3 క్లాస్	II వ పిలువు

గమనిక: 1. ఏ కారణములు తెలుపకుండా యే టెండరునుగాని లేక అన్ని టెండర్లను గాని త్రోసివేసే హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు కలిగియున్నారు. టెండరు ఫారములు తేది 5—4—71 నుండి 8—4—71 వరకు [జనరల్ తప్పు దినములు మినహా] పైన తెలుపబడిన టెండరు ఖరీదు చెల్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సి. పి. డబ్ల్యు. డి. నెం. 6 కెనాల్ డివిజన్, బళ్ళారివారి ఆఫీసునుండి పొందవచ్చును, టెండరు డాకుమెంట్లకు దరఖాస్తులకు తేది 3—4—71 లోగా లేక ఆ దినము తరువాత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు తాఖీదు చేయవలెను. ఈ తేదికి తరువాత వాయిదైన టెండర్లు అందుకొనబడవు.

2. పోస్టుద్వారా టెండరు ఫారములు అందజేయు సదుపాయము ఆసక్తి అభ్యర్థులకు టెండర్ డాక్యుమెంటు కలిపబడదు. ఈ దయ్యు టెండర్ ఉత్తర ప్రత్యుత్తరములు అవసరపడవు.

3. కంట్రాక్టులు సంబంధించిన యితర వివరములను పనివివరములందు తీసుకొనవలెను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నెం. 6, కెనాల్ డివిజన్, బళ్ళారి వారి ఆఫీసు నందు చూడవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సి. డబ్ల్యు. డి.
నెం. 6 కెనాల్ డివిజన్, బళ్ళారి.

జ్ఞాపకము

మా కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీ పి. ఎస్. ఎస్. ఎస్. సి. అయ్యర్లు కాలిపోయి మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థికముగా సాహాయ్యం చేయగోరుచున్నారు. National Agency Madras-12.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

చిత్తూరు తూర్పు అటవీ విభాగము

వేలము నోటీసు

చిత్తూరు తూర్పు అటవీ విభాగమునకు సంబంధించిన కిత్తు అటవీ రిజర్వు అడవులలోని (పరంపోకులు తప్ప) చిత్తూరు, పాకాల, తిరుపతి మరియు శ్రీకాళహస్తి రేంజిలలో తంగేడుపట్టా 1971—74 సం. నకు మరియు తదుపరి, శ్రీకాళహస్తి రేంజిలోని శేష మరియు పిల్లర నిలపాయము వరకు 1380 ఫ 1—5—1971 తేదీ ఉదయం 11 గంటలకు చిత్తూరు తూర్పు జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయములో వేలము వేయబడును. వేలం నోటీసులు చిత్తూరు జిల్లా అటవీ శాఖాధికారి తూర్పు విభాగము నుండి గాని లేదా విభాగములకు సంబంధించిన చిత్తూరు, తిరుపతి, పాకాల మరియు శ్రీకాళహస్తి రేంజి కార్యాలయములనుండిగాని పొందవచ్చును.

(సం) కె. శేషారెడ్డి,
జిల్లా అటవీ శాఖాధికారి
చిత్తూరు తూర్పు విభాగము.

ప్రకటన

1—4—1971 నుండి ఈ దినపత్రికను పంపిణీ చేయుచున్నవారు ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవార పత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై స్వీకరించుటకు మా ఏజంటు పిండగా నియమించడమైనది.

పేరు — ఊరు — జిల్లా
శ్రీ కె. ఎట్టియ్య — పెదన — కృష్ణా
మేనేజరు,
ఆంధ్రపత్రిక

వైద్యము

[illegible] వ్యాధులు, కడుపునొప్పులు [illegible] చికిత్స డా. [illegible] [illegible] నిపుణులు—కాకినాడ—4

రిజిస్ట్రేషన్

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు, ఇండియా సబ్జెక్టులకు రిజిస్ట్రేషన్ [illegible] మార్కులు [illegible] మీరు సాధించుటకై మాతో సంప్రదించండి.

L. D. Swami Co. Trade Mark Agents, 96-A. Mount Road, Teynampet. Madras—18 Phone: 443639.

వేలం ప్రకటన

గుంటూరుతాలూకా తాడికొండ గ్రామములోని పబ్లిక్ యస్ట్రబుసు లింగయ్య తాలూకు పి. నెం. 842 లోని 2 ఎకరములను 20—4—71వ తేదీ సాయంత్రం గం. 5—30 నిముషములకు తాడికొండ గాంధిపార్కులో అమ్మబడునకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొనదలచువారు ఈ క్రింది చిరునామాదారుని ద్వారా వివరములు తెలిసికొనవచ్చును.

కరణం సాంబయ్య, మేనేజింగ్ ట్రస్టీ, ఎర్రబుసని లింగయ్య ట్రస్టీ బోర్డు, తాడికొండ. 31—3—71

టెండరు నోటీసు

పిలూరు వద్ద హాస్టల్ నిర్మాణమునకు సీలు వేసిన టెండర్లు 16 ఏప్రిల్ 1971 సా. 3 గంటలవరకు కోరబడుచున్నవి. టెండరు దాఖలెచ్చిన వారికి రు. 25/— (ఇరువది ఐదు రూపాయలు మాత్రం) చెల్లించి రెవిన్యూ, కృష్ణా గోదావరి డ్రైనేజ్, సర్కిల్ ఆఫ్ సాత్ ఇండియా, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ—2 నుండి పొందవచ్చును. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు. పెయ్యాలకు డిపాజిట్టు రు. 2000/— (రెండు వేల రూపాయలు మాత్రము)

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests — Summaries & Previous Years Questions/Answers available. Prospectus Free. Apply Account Test Institute, Post Box 760, Madras-8.

లాఫిల్ టెక్స్టైల్

[illegible] 1000 [illegible] 125 [illegible] 1000 [illegible] రు. 10. [illegible] ఆర్డరు పంపండి. అన్నిరోజుల సప్లిచేయబడును. నమూనాకొరకు 1/— రిజిస్టర్డు పోస్టల్ ఆర్డరు పంపండి. అన్నిరోజుల పోస్టల్ ఆర్డరు పంపండి. అన్నిరోజుల సప్లిచేయబడును. వివరములకు:

N. Sugalchand Jain & Co., 320, Triplicane High Road, Madras—5.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ.1.50.సా.7.00ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40. 8.15 మ. 1.30. సా. 6.00 రా. 9.00, 10.30.

ఆదివారం, ఏప్రిల్ 4

హైదరాబాద్—ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6.00 సంగీతాలాపన 6.10 భక్తి రంజని 6.40 పాటలు 6.50 స్త్రీరమా 7.15 సంగీత శ్రుతి 7.30 అమరవాణి 7.45 లలిత సంగీతం 8.30 చిత్రమీమ 9.00 మీ 10.30 భజనలు [illegible] కల్యాణోత్సవం.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగస్థల 1.40 చిత్రమీమ 2.00 చిత్రమీమ 2.15 వాణిజ్యం 3.00 వారపత్రిక.

సా. 5.30 [illegible] 5.55 [illegible] 6.50 గ్రామీణులు 7.15 [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 8.15 [illegible] 9.30 రాగం, తానం, పల్లవి 10.15 విజయవాడ వార్త 10.35 జనగణమన.

హైదరాబాద్—బి
(333.3 మీటర్లు)

విశాఖపట్నం : 322.6 మీటర్లు

సా. 5.55 [illegible] రా. 10.35 [illegible]

ఉ. 6.00 సంగీతాలాపన 6.10 భక్తి సంగీతం 6.45 పిల్లలగానం 7.15 యువవాణి 9.00 సినిమా. [illegible]

మ. 2.00 పిల్లలగానం 2.20 మధుర సంగీతం 2.55 [illegible] సంగీతం.

సా. 5.30 పిల్లలగానం 8.15 పద్యం 9.00 పిల్లలగానం 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ. 6.00 సంగీతాలాపన 6.10 భక్తి రంజని 6.45 [illegible] 7.15 సంగీత శ్రుతి 7.30 [illegible] 8.30 [illegible] 10.50 [illegible] శ్రీరామపట్టాభిషేకము [illegible]

మ. 12.00 [illegible] 12.30 [illegible] కార్యక్రమము 1.00 [illegible] 2.01 [illegible] 3.00 [illegible]

సా. 5.30 [illegible] 5.55 స్థానిక వార్తలు 6.15 సీతారామకళ్యాణం — బుర్రకథ 7.15 సంగీతము 7.45 యువభారతి 9.30 రాగం, తానం, పల్లవి 10.15 భక్తిరంజని 10.35 జనగణమన.

[illegible]—బి
([illegible] 16.7 మీటర్లు)

[illegible] 00 సంగీతాలాపన 6.05 వీణలు 6.45 సంగీతములు 7.00 సంగీతములు 7.30 శ్రీరామనామ మాల 8.45 చిత్రగానం 9.5 సంగీత పాటలు.

మ. 12.00 గ్రంథం 12.35 సూర్యకాంతి 1.00 [illegible] 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 పిల్లలు 3.00 [illegible] 3.35 వాణిజ్య 4.30 [illegible] కల్యాణం

సా. 6.45 చిత్రగానం 8.00 గ్రంథం 8.45 చిత్రగానం 9.15 ఈ మధ్య పాట 9.20 వాద్యసంగీతం 10.00 [illegible] 10.35 [illegible] 11.00 జనగణమన.

భారత ప్రభుత్వము

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్, మెషీన్ టూల్ ప్రోటో టైప్ ఫ్యాక్టరీ అనుబంధ సంస్థ, అంబర్‌నాథ్ [బొంబాయి సమీపం]నందు డ్రాఫ్ట్‌మన్ ట్రేయినీలుగా రిక్రూట్‌మెంటు చేయబడుటకై భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. డి. జి. ఒ. ఎఫ్. వారి ఉత్తర్వుల ప్రకారము రిక్రూట్‌మెంటు చేయబడు ట్రేయినీల సంఖ్య నిర్ణయింపబడును. తగిన అభ్యర్థులు లభించు నెడల బాలికలో 12½% షెడ్యూల్డు కులముల వారికిని, 5% షెడ్యూల్డు తెగల వారికిని కేటాయింపబడును.

అర్హతలు: 1. కేంద్ర ప్రభుత్వముచే గుర్తింపబడిన మెట్రిక్యులేషన్‌నందు లేక దానికి సమానమైన పరీక్షయందు తెలుగు మరియు ఫిజిక్స్ & కెమిస్ట్రీలలో ప్రాథమిక సరిజ్ఞానముతో ఉత్తీర్ణులై యుండవలెను. 2. పిట్టింగ్, టర్నింగ్, మిల్లింగ్, గ్రైండింగ్, ఎగ్జిరాలతో టూల్ రూమ్‌నందు లేదా పేరుగల మెషీన్ షాపునందు కనీసము రెండు యేండ్లు అందులో 75% నుండి 80 వరకు తక్కువ గాని కాలము ప్రాక్టికల్ వర్కు/ట్రేయినింగ్‌నందు జరుపబడినట్లుగా పనిని పూర్తి లలో ప్రత్యక్ష అనుభవము / శిక్షణ పొందియుండవలెను.

లేక

ఇండస్ట్రియల్ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్సులో దేనినుండియైనా కనీసము 1½ యేడాది డ్రాఫ్ట్‌మెన్‌షిప్ [మెకానికల్] కోర్సు విజయవంతముగా పూర్తి చేసియుండవలెను.

వయస్సు: తేది 2—9—1971 నాటికి 25 యేండ్లు పూర్తిచేసి యుండరాదు. షెడ్యూల్డు కులముల తెగల / అభ్యర్థులందరకు మూడు యేండ్ల వరకున్ను, నిరుద్యోగులకు ఒక యేడాదివరకున్ను హెచ్చు వయోపరిమితి సడలింపబడును.

జీతము స్కేలు: రు. 105-115—125 మరియు యివ్వదగిన మామూలు అలౌన్సులు.

గృహవసతి: ఆర్డినెన్సు ఫ్యాక్టరీస్ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్సునకు పోస్టు చేయబడినప్పుడు డ్రాఫ్ట్‌మెన్ ట్రేయినీలు ప్రభుత్వ హాస్టల్‌నందే నివసింప గోరబడెదరు. ఇందుకై ఇంటి అద్దె చార్జీ చేయకూడదు. ఫ్యాక్టరీలో శిక్షణ పొందునప్పుడు, లభించు నెలవారి నిధాన వేతనం కర్చింపబడును. ఇందుకై బయట నాన్—ఇండస్ట్రియల్ ఉద్యోగులు చార్జి చేయునట్లు అద్దె చార్జి చేయబడును.

రిక్రూట్‌మెంటు విధానము, శిక్షణకాలము వగైరా: (1) రిక్రూట్‌మెంటు చేయబడు విధానము: (ఎ) తేది 24—5—71నాడు పైఫిల్ ఫ్యాక్టరీ—ఖడ్కీపూరు, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ — కాన్పూరు, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ — జబల్పూరియా, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ — అంబజారీ, మెషీన్‌టూల్ ప్రోటో టైపు ఫ్యాక్టరీ — అంబర్‌నాథ్, క్లాతింగ్ ఫ్యాక్టరీ—అవడి మరియు ఆర్డినెన్సు & ఎక్విప్‌మెంటు ఫ్యాక్టరీల యందున్ను సమీపమందు డ్రాయింగ్ (హాక్ స్కెచ్చింగ్), వర్కుషాపు ప్రాక్టీస్, అరిథ్‌మెటిక్ ఆల్‌జీబ్రా, జామెట్రీ, ఎలిమెంట్ ఫిజిక్స్, కెమిస్ట్రీ వ్రాతపరీక్ష, (బి) మరియు అంబర్‌నాథ్, మెషీన్ టూల్ ప్రోటోటైపు ఫ్యాక్టరీయందు ఎక్సర్‌సైజ్, సైకో—టెక్నికల్ టెస్ట్, మరియు మెడికల్ టెస్ట్, నిర్వహింపబడిన అభ్యర్థులు, అంబర్‌నాథ్ నందలి ఆర్డినెన్సు ఫ్యాక్టరీ ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌నందు తేది 2—9—1971 నాటి నుండి శిక్షణలో చేరవలెను. అనాటి నుండియే ట్రేయినింగ్ ప్రారంభింపబడును. ఇతర ప్రాంతముల నుండి వచ్చి చేరువారికి కెమ్పులు నడపడానికు ప్రయాణ ఖర్చులు యివ్వరు మరియు (2) సాధారణముగా శిక్షణ కాలము 2½ యేండ్లు. కాని డి. జి. ఒ. ఎఫ్. యిచ్చు సవరించి యింతకంటే హెచ్చు కాలము లేక తక్కువ కాలమును శిక్షణ కాలమును మార్చు చేయవచ్చును. అంబర్‌నాథ్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూటు నందుకలిండు యేండ్లు శిక్షణ పూర్తి అయిన తరువాత, డ్రాఫ్ట్‌మెన్ ట్రేయినీలు యే ఫ్యాక్టరీయందైనను 6 నెల కాలము బాగా పుంచు ఉద్యోగములందు నియమించ బడవచ్చును.

దరఖాస్తులందు, వయస్సు, విద్యార్హతలు, ప్రత్యక్షానుభవము వగైరా వివరములతో పాటు కాపీలమీద తాఖీదు చేయవలెను. సదరు దరఖాస్తు పై పేర్కొన్న పై ఫోటో అభ్యర్థి సంతకముతోకూడా జనరల్ మేనేజర్, మెషీన్‌టూల్ ప్రోటోటైపు ఫ్యాక్టరీ, అంబర్‌నాథ్ [పి. జి. శ్రీ] వారికి తేది 3—5—71 కి మిందట చేరునట్లు పంపగోరబడినది. దరఖాస్తుదారు తప్పకుండా తాను యే సెంటర్‌లో వ్రాత పరీక్షకు హాజరుగోరునదియు తెలుపవలెను.

పరి దరఖాస్తుతో క్రింద తెలిపినవాటిని జతపర్చి పంపవలెను.

ఎ) రు. 5/— విలువగల పోస్టల్ ఆర్డరును [పెయ్యాల్సి కులముల / తెగల వారికి ఆ యెడల రు. 1—25 మాత్రము] జనరల్ మేనేజరు, మెషీన్ టూల్ ప్రోటోటైప్ ఫ్యాక్టరీ, అంబర్‌నాథ్ వారి పేరున పంపవలెను. ఈ సొమ్ము తిరుగు జమకాదు. లేదా సరియైన కర్చీఫ్‌పరకు అట్టి పెట్టియుండబడును.

బి) పరీక్షకుగాను గుర్తింపబడిన పరీక్షల నిదర్శనము.

సి) విద్య / సాంకేతిక విద్యార్హతలు, అనుభవము వగైరాలకు తగిలిన తేదీలు సర్టిఫికేట్లు సర్టిఫైడ్ జాబితా.

డి) నాలిగవతరగతి పాసైన సర్టిఫికేట్లు, షెడ్యూల్డు కులముల / తెగల అభ్యర్థులైన యెడల అందుకు తగిన సర్టిఫికేటు.

ఇ) అభ్యర్థికి సంబంధులుగాలేకుండా ఉద్యోగమునందుండు గజిటెడ్ ఆఫీసర్ల ద్వారా కేటగిరీ సర్టిఫికేటు.

గమనిక: డ్రాఫ్ట్‌మెన్ శిక్షణకు యెన్నుకొనబడిన ప్రతి అభ్యర్థియు, తరగతి మధ్యలోనే అందు వారి యిష్టమైనను, సదరు అభ్యర్థియందు తాను శిక్షణ కాలము పూర్తి చేయుటకు పోయినట్లయితే ఆ యెడల కాలము ఒ. ఎస్. అప్రెంటిస్‌షిప్‌నందు పనిచేయుటకు పోయినట్లయితే (వారి యిష్టమైనను) అట్టి శిక్షణ కాలము పూర్తి చేయుటకు పోయినట్లయితే శిక్షణ ప్రత్యక్షముగాను పూర్తి చేయుటకు పోయినట్లయితే శిక్షణ కాలము పరోక్షముగా పూర్తి చేయుటకు పోయినట్లయితే ఆలను మరియు అతని జీతానుబట్టి మొత్తముగా లేక విడిగా కలిపిన నెలవారీ (డ్రాఫ్ట్‌మెన్ ట్రేయినీకాను సదరు ట్రేయినీకి చెల్లించబడిన లేక అట్టి పెట్టబడిన మొత్తము యందును నిర్ణయించబడిన తరువాత, సదరు ట్రేయినీ యందును విజయవంతముగా శిక్షణ పూర్తి చేసిన తరువాత సదరు ట్రేయినీయందు నిర్ణయించి యుంట

పాక్ సైన్యాల దమనకాండను ప్రపంచ దేశాలు నిరోధించాలి

ఢాకాలోని భారత ప్రతినిధి లేఖ: తూర్పుపాక్‌లో సాగుతున్న దురాగతాలపై వివరణ

సమితి కార్యాలయం, ఏప్రిల్ 2 :

తూర్పు పాకిస్తాన్‌లోని ప్రజలను పాకిస్తాన్ సైనిక దళాలు అణచివేయడం మితిమీరి, పోతున్నదనీ, ప్రపంచ ప్రజలు దీనిపై తగు చర్యలను తీసుకోవాలని భారత దేశం విజ్ఞప్తి చేసింది.

సమితి కార్యదర్శి ఊథాంతుకు భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సమరసేన్ వ్రాసిన లేఖను సమితి ప్రతినిధులకు అందజేశారు. ఆ లేఖలో శ్రీ సేన్ యిలా పేర్కొన్నారు : మోటారు వాహనాలు, లాంచీలు, శతఘ్నులు, రాకెట్లు, మరియు పదాతిదళాల ద్వారా పాకిస్తాన్ సైనికులు దారుణాలు సాగిస్తున్నారు. ఇలాంటి పాశవిక చర్యలలో కలిగిన ఆస్తి, ప్రాణనష్టాలు ఎంతో అధికంగా ఉండగలవో స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఈ పరిస్థితులలో ప్రపంచ ప్రజలు తగిన చర్యలు తీసుకోగలరనీ, తీసుకోవాలనీ మేము భావిస్తున్నాం.

ఈ మారణ హోమంపట్ల మనమందరము, విశ్వమంతా వుండడాన్ని నిర్లక్ష్యంగా ఉపేక్షించలేము. ప్రపంచ ప్రజలు నిస్సహాయులుగా ఈ అరాచకాలనుచూస్తూ వుండరనీ నేను భావిస్తున్నాను.

భారతదేశం ఎంతో మౌనంతో వ్యవహరిస్తున్నదనీ, కావాలని ఏలాంటి జోక్యాన్నీ లుగజేసుకోవలదని శ్రీ సేన్ తెలియజేస్తూ ఇలా పేర్కొన్నారు : పాకిస్తాన్ సైనిక దళాల దురాగతాలు, ఘోరాలు మితిమీరి జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు దృష్ట్యా ఈ విషయంలో భారత ప్రజల అభిప్రాయాన్ని భారతప్రభుత్వం గమనించకుండా వుండలేదు. తూర్పు పాకిస్తానులో భయోత్పాతాన్ని కలిగించే చర్యల పట్ల తీవ్రమైన విచారము, ఆశ్చర్యము, ఆందోళన కల్గుతున్నాయి.

తూర్పుపాకిస్తాన్ ప్రజలతో ఆ ప్రాంతంలో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రజలకు గల రక్త, మత, సాంస్కృతిక, చారిత్రక, భవిష్యత్ సమిష్టి సంబంధాల వల్ల భారత ప్రజలు మరింత విచారానికి, ఆందోళనకు గురయ్యారు.

పాకిస్తాన్ సైనికులు అత్యధిక సహనంతో వ్యవహరించడం, తూర్పు పాకిస్తాన్ ప్రజలకు సమస్త ప్రజల సానుభూతిని, మద్దతును వ్యక్తం చేయడం జరగకపోతే ఉపఖండంలో ప్రదేశాలు మరింత పెరుగగలవని భారతదేశం గట్టిగా విశ్వసిస్తోంది.

బంగ్లాదేశ్‌పై పాక్ అత్యాచారాలకు నిరసనగా బంద్

ప్రశాంతంగా నిర్వహణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2 : బంగ్లాదేశ్ ప్రజలపై పాకిస్తాన్ ప్రభుత్వం సాగిస్తున్న అమానుష హత్యాకాండకు నిరసనగా తెలంగాణా బంద్ జరపాలని, తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని చాలా మంది దుకాణాలు మూసివేశారు. కొన్ని దుకాణాలు మాత్రము తెరిచే ఉన్నవి.

బంద్ యే సంఘటనలు లేకుండా ప్రశాంతంగనే జరిగిపోయింది.

బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాక్ అమానుష చర్యలు

పాట్నా ప్రముఖుల నిరసన

పాట్నా, ఏప్రిల్ 2: పశ్చిమ పాకిస్తాన్ పాలన వారులు విరాయుధులైన 7వ్వరకోట్ల బంగ్లాదేశ పౌరుల పై పాశవికమైన బల ప్రయోగం జరుపుతూ వుండటానికి విరమణ తెల్పుతూ పాట్నాకు చెందిన 45 మంది ప్రముఖ పౌరులు విన్న ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

పాట్నా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ మహేంద్రప్రతాప్ బీహార్ రాష్ట్ర యూనివర్సిటీ కమిషన్ అధ్యక్షులు శ్రీ సారంగధర్‌సింగ్, బీహార్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అధ్యక్షుడు శ్రీ దేవేంద్రప్రసాద్‌సింగ్ ప్రభృతులు యీ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో ఉన్నారు. విరమణపిలుపు, ప్రదర్శనలు జరిగినట్లు రాష్ట్రంలో అనేక ప్రాంతాలనుంచి వార్తలు అందుతున్నవి.

ఆర్.టి.సి. డ్రైవర్‌లు కండక్టర్‌ల సమ్మె విరమణ

హైదరాబాద్, ఏప్రిల్ 2 : గత రెండు రోజులుగా కొందరు విద్యార్థులు, ఒక డ్రైవరుపై, దుర్వర్తనం జరిపినందున నిరసనగా, సమ్మె నొక్కివ్వడ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు డ్రైవర్‌లు, కండక్టర్‌లు ఇవ్వేళ సమ్మె విరమించి విధులకు రావటంతో జంటనగరాలలోని, అన్ని మార్గాలలో బస్సులు నడిచాయి.

గత బుధవారంనాడు, మలక్‌పేటవద్ద ముంతాజ్ కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు, టక్కెట్లకు డబ్బు ఇవ్వకుండా బస్సు డ్రైవరుపై, దుర్వర్తనం జరపటంతో, నిరసనగా జంటనగరాలలోని బస్సు డ్రైవరులు, కండక్టర్‌ల సమ్మె ప్రారంభించిన సంగతి పాఠకులకు విదితమే. సమ్మె నొక్కివ్వడ ఉద్యోగులతో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జనరల్ మేనేజరు శ్రీ కె. వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ శ్రీ పి. వి. అనంత గత రెండు రోజులుగా జరిపిన చర్చలు నిన్న రాత్రి ఫలించాయి. ఉద్యోగులకు కావలసిన రక్షణ కల్పించటానికి రోడ్డు రవాణా సంస్థ చర్యలు తీసుకొంటుందని, రవాణా సంస్థ అధికారులు, ఉద్యోగుల నాయకులకు హామీ ఇచ్చారు. రెండు రోజుల సమ్మెను, సెలవు దినంగా పరిగణించే విషయం, సిబ్బంది సరిలోకి చేరక, ఆలోచించవచ్చునివారు అన్నారు.

బంగ్లాదేశ్‌లో కమ్యూనికేషన్లు

1 వ పేజీ తరువాయి

ప్రతినిధి చెప్పారు.

ఇది యిలా వుండగా కొమిల్లా జిల్లాలో బ్రాహ్మణబారియా సబ్ డివిజన్ ప్రాంతంలో పి. టి. ఐ. విలేకరి ఒకరు స్వయంగా పరిస్థితులను చూశారు. అమెరికా తయారుతో విశ్రాంతమైనదిగా పాక్ సైన్ తైల కర్మాగారం పై శాబర్‌జెట్ లు విన్న బాంబులువేశాయి. ఆ కర్మాగారం యింకా తగులబడుతూనే వున్నది.

నిన్నటి దాకా వస్త్రాల మిల్లు ఒకటి విలవిలవున్న దొంట యిప్పుడు పొగలుసెగలు మాత్రం మిగిలాయి.

విన్న పాక్ సేన చేలా బాంబులు యీ ప్రాంతం పై వేసింది.

పి. టి. ఐ. విలేకరి ఆజాలా రైల్వేస్టేషను దాకా వెడచి వెళ్లి అక్కడ విధ్వంసంగా పడి వున్న రైలు వ్యాగనులను చూశాడు. కొంతమంది అవామీలీగ్ నాయకులు యీ ప్రాంతమంతా నిర్మానుష్యంగా వుందనీ చెప్పారనీ అయిన అన్నారు.

సాధారణ భీమా జాతీయం

ప్రభుత్వం కట్టుబడిఉన్నట్లు లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : సాధారణ బీమా జాతీయం చేయాలన్న సూత్రానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ, దీనిని అమలు చేసే పనియాన్ని ఆర్థికమంత్రిత్వశాఖకి వదలిపెట్టటమే మంచిదనీ నేడు లోక్‌సభలో శ్రీ రామావతార్‌శాస్త్రి ప్రశ్నకు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ జవాబు చెప్పారు.

స్వార్థపరులు ఒత్తిడి వల్ల ఇది అమలు కావడంలో జాప్యం జరుగుతున్నదన్న వాదన అయిన ఖండించారు.

ఆహారధాన్యాల వాణిజ్య సంస్థ సేకరణ తీరు

—రాజ్యసభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ సేకరణ విధానాన్ని రాజ్యసభలో ప్రతిపక్షాల పలువురు సభ్యులు, పక్షాల సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ఆ విధానం ఎలాగోలా వర్తకాన్ని ప్రోత్సహించేవిగా ఉందని అన్నారు.

ఇదంతా సంస్థలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వ విధానం కాగా ప్రయోగాలు నిర్వహించే ద్వారా, దళారుల ద్వారా ఆహార ధాన్యాల సేకరణ జరుపుతున్నారని శ్రీ ఎ. జి. కులకర్ణి అన్నారు.

ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ ధాన్యసేకరణ వల్ల అనేక చిక్కులు వచ్చాయని శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి (ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు) అన్నారు. కొన్ని ప్రాంతాలలో సహకార సంస్థల ద్వారాను మరి కొన్నిప్రాంతాలలో ఏజెంటుల ద్వారాను సేకరణ జరిపారన్నారు. సహకార సంస్థల ద్వారానే కొనుగోలు జరుగాలన్నారు.

సంస్థ అమలుపరిస్తున్న విధానం వల్ల రైతులకు సరయైన ధర చెల్లించడంలేదని శ్రీ ఎ. పి. జైన్ అన్నారు. నిర్ణీత ధరలకు ఆహార ధాన్యాలను ప్రభుత్వ సంస్థ కిరీదు చేస్తుందనా పేరుతో పెరుగుతున్నాయని అందువల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతున్నదని అన్నారు.

ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ విధానాన్ని ఆహార వ్యవసాయ శాఖ మాజీ మంత్రి శ్రీ ఎ. పి. షిండే సమర్థించారు గత కొద్ది సంవత్సరాలుగా చక్కని సేవ చేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం జరిపిన కృషిని ప్రశంసించారు.

కతిపయ విలేకరుల ఎక్స్‌క్లూజివ్

ఆకాశము, ఏప్రిల్ 2: స్థానిక పెరిగిన ఆహార ఎక్స్‌క్లూజివ్ ఇటీవల 200 రూపాయలు మరి కొన్ని సూచ్యవాటి ఎక్స్‌క్లూజివ్ సూచ్యలు పరిగా ఏవి చేయడం జరగని తీసుకున్నవి. ఒకే ఆహారాలు అన్ని కార్యక్రమాలు విస్తరించడం సాధ్యంగా ఉన్నందువలనే ఇదివరకు ఆహారాలు నియమించవలసిందిగా ఇంకా ఒకేసారి వేరే నిర్ణయాలు నేడుపలసిందిగా స్థానిక సర్పంచ్ శ్రీ వారమల్లా రామకృష్ణారావు పై అధికారులకు విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఢిల్లీ మేయర్‌గా శ్రీ హవ్వరాజగుప్తా విన్న మరల ఎన్నికయ్యారు. ఈయన జనసంఘం సభ్యుడు.

రాజ్ నారాయణ్‌పై అభిశంసన తీర్మానం : 7 న చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: పార్లమెంటు సభ్యులు కొంతమంది సభ్యులు శ్రీ రాజ్‌నారాయణ్ పార్టీ 23 వ తేదీనాడు రాష్ట్రపతి పాలన సమయంలో ప్రవర్తించిన ప్రవర్తనను ఖండించేటందుకు రాజ్యసభలో కొందరు సభ్యులు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానం పై ఏప్రిల్ 7 వ తేదీనాడు చర్చ జరుగుతుంది.

గత నిర్ణయం ఒక సభ్యుని పైన పార్లమెంటు సుందరలంపేదిగా పుట్టుక అని అట్టి చర్య భావ్యం కాదు అని లోగడ యిట్టి ప్రవర్తన అనేక పర్యాయాలు సమర్థించి ఉండకూడదు జరిగింది అని సభ్యులు వారు నాయకులు శ్రీ సురేంద్రనాథ్ అన్నారు. జనసంఘ సభ్యుడు యితర ప్రతిపక్షాల సభ్యులు కూడా కొందరు యీ తీర్మానాన్ని ఉపసంహరించుకోడం బాగుంటుందని విజ్ఞప్తి చేసిన దరిమిలా డిప్యూటీ చైర్మన్ శ్రీ జోజర్‌గారి యీ తీర్మానం సభా నియమాలకు అనుగుణంగా వున్నందున చైర్మన్ అనుమతించారని అన్నారు.

"బంగ్లాదేశ్ ఉద్యమం పాక్ ఆంతరంగిక విషయం కాదు"

జయప్రకాశ్ నారాయన్ ఉద్ఘాటన : తూర్పు బెంగాల్ ప్రభుత్వాన్ని గుర్తించాలని విజ్ఞప్తి

పాట్నా, ఏప్రిలు 2: బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దురంతాలు యింతమాత్రం అంతరంగిక వ్యవహారాలు కావు. భారత దేశం తూర్పు బెంగాల్ ప్రజల పట్ల సానుభూతి ప్రకటించటం ఆ దేశ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోడం యింతమాత్రం కాదు అని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్‌నారాయన్ నేడు ప్రకటించారు.

జోక్యం చేసుకోక పోడం అనే మాట కేవలం అర్థం లేనిది. ఎందుకంటే పెద్ద దేశాలు చిన్నవి, బలహీనమైనవి అయిన ఆన్ని దేశాల సమస్యలలోను అంతరంగిక వ్యవహారాలలోను చేయి పెడుతున్నాయి. పైగా భారత్ యిప్పుడు చేసుకున్న జోక్యం అది జోక్యమే అయితే మానవత్వం స్వేచ్ఛ ప్రజా స్వామ్యం , న్యాయం వీటి రక్షణ దృష్టి లో మాత్రమే అది తీసుకొనబడు తున్నది.

బంగ్లాదేశ్‌లో క్షతగాత్రులైన అమాయక ప్రజలకు సహాయం చేయటానికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ బృందాన్ని కూడా పాక్ ప్రభుత్వం అంగీకరించకపోవడం నిజంగా దారుణం అనిఅయిన తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు.

భారతదేశ వైఖరిని యీ విషయంలో పార్టీంచారు. సరిహద్దుల మీదుగా వచ్చేవారివి రానివ్వాలని వైద్య ఆహారాది సదుపాయాలు రూపేణా తూర్పు బెంగాల్ ప్రజలకు సహాయపడాలని అయిన అన్నారు.

అంతే కాదు. తమకు తెలిసినంతవరకు చరిత్ర రూపేణా చూసినా నేడు బంగ్లాదేశ ప్రభుత్వానికి గుర్తింపు యివ్వటం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించటం ఎంతమాత్రం కాదు అనిఅయిన అన్నారు.

ఎంత మందిని చంపినా జాతి నిర్మూలన కాండను ఎంతగా కొనసాగించినా ఎంతగా ప్రజావాహినిని అణచివేసినా పాకిస్తాన్ యొక్క రెండు విభాగాలు శాశ్వతంగా వేర్పడి పోయాయన్న సత్యాన్ని ఎవరూఅణచి వేయ లేరు.

సమైక్యత స్థిరత్వం అనే మాటలను అడ్డం పెట్టుకుని ఎవరైనా యిప్పుడు అక్కడ జరిగే మారణహోమాన్ని బలపరిస్తే వారు వలన తత్వాన్ని నిరంకుశత్వాన్ని బలపరుస్తున్నారన్నమాటేనని శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ఉద్ఘాటించారు.

గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో ప్రభుత్వాల ఏర్పాటు సమస్య

నేడే కొత్త కాంగ్రెసుపార్టీ కేంద్రపార్లమెంటరీబోర్డు నిర్ణయం: ప్రధానితో రాష్ట్ర నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటుచేసే, కొద్ది కాలం ఆలస్యం అన్నకలు కొరాలా లేదా త్వరలో మధ్యంతర ఎన్నికలు జరపాలనే కోరాలా అనే విషయాన్ని ఒక నిర్ణయానికి వచ్చేందుకు కొత్త కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు సాయంత్రం ఇక్కడ సమావేశమవుతుంది.

గుజరాత్‌లో కొత్త కాంగ్రెసు శాసనసభ్యులు రాష్ట్రంలో తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని దాదాపు ఏకగ్రీవముగా బాహాటముగా అన్నారు. అంటే పైన చూచినట్లు ఈ సమస్య పైన, ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలన్న సమస్యపైన కూడా అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

గుజరాత్ కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ కాంతిలాల్ ఘియా మరో నలుగురు కాంగ్రెసువాదులు నేడు ఇక్కడ ప్రధానమంత్రిని కలుసుకుని, రాష్ట్రములో పరిస్థితిని తమకు వివరించారు.

మైసూరు కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ వీరేంద్ర పాటిల్ కూడా శ్రీమతి గాంధీని కలుసుకుని రాష్ట్రములో పరిస్థితిని గూర్చి చర్చించారు.

గుజరాత్‌లో కొత్త కాంగ్రెసుపార్టీ తన స్వంత సంఖ్యాబలం ఆధారంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను స్వీకరించే మూడవలు కనిపిస్తున్నాయి.

ఏప్రిల్ 4వ తేదీన అహమ్మదాబాద్‌లో ప్రదేశ్ కాంగ్రెసు సంఘ (సంస్థ) సమావేశం సంతరపడు తమ పార్టీ బలం ఇంకా పెరుగుతుందని కొత్త కాంగ్రెసు ప్రతినిధులు భావిస్తున్నారు.

జి. ఎ. సి. పి. (కొత్త) కన్వీనరు, శాసన సభలో పార్టీ నాయకుడు అయిన శ్రీ కాంతిలాల్ ఘియా ముఖ్యమంత్రి కాగలరని భావించబడుతోంది. అయితే కొందరు గుజరాత్ నాయకులు శ్రీ నిమన్‌భాయ్ పటేల్ కోసం ప్రచారం చేస్తున్నారు.

నేడు ప్రధానమంత్రిని కలుసుకున్నవారిలో శ్రీ జశ్వంత్‌మెహతా, శ్రీ రటుభాయ్ అదాని, శ్రీ నిమన్‌భాయ్ పటేల్ కూడా ఉన్నారు.

జి. రామకృష్ణ శర్మ మృతి

విజయవాడ, ఏప్రిల్ 2. కాంగ్రెసువాది తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం ఆశ్రమ వ్యవస్థాపకులు లో ఒకరయిన శ్రీ జి. రామకృష్ణ శర్మ (60) విన్న ఇక్కడ తమ కుమారుని యింటివద్ద మరణించారు. సహాయ నిరాకరణోద్యమం లో శ్రీ శర్మ పిడు సంవత్సరాలు కారాగారం అనుభవించారు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీహరికోటలో ఉద్యోగుల నియామకం

స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని పరిషత్ అధ్యక్షుని విజ్ఞప్తి

నెల్లూరు, ఏప్రిల్ 2: నెల్లూరు జిల్లాలో శ్రీహరికోటవద్ద రాకెట్ ప్రయోగ కేంద్రానికి సంబంధించి ప్రత్యక్షంగా, పోర్టురుల్లైన లేదా నేర్పరితనం లేని సహాయకులకు ఉద్యోగాలు ఇవ్వడం విషయంలో స్థానికులకు జరుగుతున్న అన్యాయం చేస్తున్నారని నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పూడూరి గోపాలకృష్ణ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి విన్నవించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి జరుగుతున్న సాంకేతిక, తదితరమైన నిర్మాణాలలో స్థానిక కూలీలను తీసుకోడం లేదని ఈ రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని వెంకొల్పే సందర్భంగా 1500 కుటుంబాలకు అక్కడి నుంచి స్థానభ్రష్టత కలిగిందనీ, వారికి ఈ ప్రాజెక్టులో ఉద్యోగాలన్ని లేదుడడం అన్యాయమని ఆయన విశదం చేశారు.

కనుక ఇందుకు సంబంధించిన ఉద్యోగాల విషయమై కాంట్రాక్టుల ప్రాజెక్టు పనులు నడ్డ జరపాలే గాని త్రివేండ్రంలో గాని మద్రాసులో గాని జరపరాదని స్థానికులకు అవకాశాలు ఇవ్వాలని శ్రీ గోపాలకృష్ణరెడ్డి అర్థించారు.

— — ం:ం — —

లోక్‌సభ బడ్జెట్ సమావేశం

మే 24 నుంచి ఆగస్టు 6 వరకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ఇవాళ లోకసభ ద్వితీయసమావేశం మే 2- నాటికి ప్రారంభమై, ఆగస్టు మధ్యవరకు ఉండవచ్చునని తెలుస్తోంది.

1971—72 సాధారణ, రైల్వే రెవెన్యూ బడ్జెట్లమ, ఇతర ప్రధాన బిల్లులను ఈ సమావేశంలో ప్రతిపాదిస్తారు.

రాజ్యసభ కూడా మే24వ తేదీన సమావేశం అవుతుంది. కాని జూన్ 15 వ వాయిదాపడి, మరల జూలై 19 వ సమావేశం అవుతుంది.

ఈ సమావేశం దీర్ఘకాలం జరుగుతోంది కాబట్టి, సెప్టెంబరు సమావేశాలు ఉండవు

మౌలిక సమస్యల పరిష్కారంలో కొత్త కాంగ్రెస్ పార్టీ బాధ్యత

కార్యకర్తలకు ప్రధాని ఇందిరాగాంధి ఉద్బోధ

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 : దేశం ముందు ఉన్న మౌలిక సమస్యల విషయంలో ప్రజలకు విద్యావంతులను చేయాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు తన పార్టీ ప్రజలను కోరారు.

అధికారపార్టీ బలం ఎంత ఉన్నా దాని బాధ్యత ఎప్పుడూ అధికమేనని శ్రీమతి గాంధి అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను గురించి ప్రగాఢమైన పరిశీలనజరపడం జరుగుతున్నదనీ, అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకొనగలదనీ, ప్రస్తుత పరిస్థితిలో సంస్థ పాత్ర కూడా చాలా ముఖ్యమైనదనీ ఆమె అన్నారు.

ప్రతి పరిస్థితిని తమకు అవకాశంగా వినియోగించుకొనడానికి ప్రతిపక్షాలు ఎప్పుడు ప్రయత్నిస్తూ ఉంటాయి కనుక అప్రమత్తంగా ఉండవలసినదిగా పార్టీ కార్యకర్తలను ప్రధాని కోరారు. తూర్పు బెంగాల్ ప్రజలకు పార్టీ తన మద్దతును, సానుభూతిని వ్యక్తం చేసింది.

— — — ం:ం — — —

ప్రధానికి టి. పి. ఎస్.! పార్లమెంటు సభ్యుల వినతి పత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: తెలంగాణా ప్రజా సమితికి చెందిన పార్లమెంటు సభ్యులు నేడు ఇక్కడ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కలుసుకుని తమ్మటం ప్రత్యేకతలను గూర్చి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రత్యేక రాష్ట్రంకోసం ప్రజలు జరపుతున్న ఉద్యమాన్ని ప్రజాసమితి రాజ్యాంగ బద్ధమైనదిగాను శాంతియుతమైనదిగాను వారు మేందని శ్రీమతి గాంధీకి వారు వివరించిరి. ఒక వినతి పత్రంలో వివరించారు.

లోకసభ మధ్యంతర ఎన్నికలలో తెలంగాణా ప్రాంతం ప్రజలు తమ అభిమతాన్ని ప్రజాస్వామిక పద్ధతులలో స్పష్టం చేశారని వారు వివరించారు.

"తెలుగు మాట్లాడే వారున్ కోట్లమంది జీవన శాంతి సామరస్యాలతో జీవించాలనేగోరుకు, రెండు రాష్ట్రాలు ఏర్పాటు కావాలని అని కూడావారు పేర్కొన్నారు.

ప్రతినిధి వర్గానికి డా. జి. ఎస్. మేల్కోటు నాయకత్వం వహించారు.

కొత్త కాంగ్రెసు కార్యవర్గం

మళ్లీ యువకులకు స్థానం లభించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కొత్త కాంగ్రెసు కార్యవర్గానికి మళ్లీ కొంత మంది యువకులు నామినేట్ చేయబడుతారని అనుకుంటున్నారు.

కార్యవర్గంలో 20 మంది సభ్యులు— పది మంది ఎన్నికైన వారు, పది మంది నామినేట్ చేయబడినవారు — ఉంటారు. బొంబాయి సమావేశంలో ఎన్నికైన వారి సభ్యత్వం రెండేళ్లపాటు కొనసాగుతుంది.

శ్రీ సంజీవయ్య - పార్టీ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం వల్ల ఏర్పడే ఖాళీని భర్తీచేయడానికి అధ్యక్ష పదవినుంచి విరమించుకుంటున్న శ్రీ జగ్జీవన్‌రాం ఖాళీ చేస్తారు.

కార్యవర్గానికి శ్రీ జగ్జీవన్‌రామ్ ఎప్పుడు మిదటి పేరిగా ఎన్నిక అవుతారు.

అంతకంటే ముందు చేసిన కార్యవర్గంలో నామినేట్ చేయబడిన సభ్యులు: శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ వై. బి. చవాన్, శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ సిద్ధార్థశంకర్‌రే, శ్రీ చంద్రజిత్ యాదవ్, డా. హెచ్. కిస్టప్పన్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, డా. శంకర్‌దయాల్ శర్మ.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ వై. బి. చవాన్, శ్రీ డి. పి. మిశ్రా , శ్రీ చంద్రజిత్‌యాదవ్ తిరిగి నామినేట్ చేయబడటం ఖాయమని భావిస్తున్నారు.

శ్రీ యూథీస్ ప్రధాన కార్యదర్శిని కొనసాగించాలని అనుకుంటున్నారు.

డా. ఎస్. డి. శర్మ (నామినేటెడ్), శ్రీ పి. వి. ఎస్. జయగుణ ప్రధాన కార్యదర్శి పదవులలోంచి తమను తప్పించబడిందిగా భావిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు ఏర్పాటు జరిగే సరకు కొంతకాలమైందిగా వారిని అర్థించడం జరిగింది.

— — ం:ం — —

బొంబాయి మేయర్‌గా హేమచంద్రగుప్తా ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్2: శివసేన అభ్యర్థి డాక్టర్ హేమచంద్రగుప్తా సంస్థాకాంగ్రెస్ కమ్యూనిస్టుల మద్దతుతో నేడు బొంబాయి మేయర్‌గా ఎన్నికైనారు.



స్టాకిస్టులు :

విశాఖపట్నం
రవేన్ & కంపెనీ
విశాఖ బరన్ & హార్డ్‌వేర్ స్టోర్స్
ఎం. ఎస్. సత్యానారాయ్య & కంపెనీ
యునైటెడ్ హార్డ్‌వేర్ కార్పొరేషన్
మెడిసిన్ (బ్రదర్స్)
వెల్డన్ మెషినరీ కార్పొరేషన్
విజయనగరం
మాస్టర్ మిల్ స్టోర్స్ & ఇంజనీరింగ్ కంపెనీ
శ్రీకాకుళం
రామకృష్ణ ఇంజనీరింగ్ కంపెనీ
ఆముదాలవలస
ఆటో మిల్ స్టోర్స్
కాకినాడ
పాడకట్ల సిట్టిరాజు సన్స్
గోదావరి రైస్ మిల్ స్టోర్స్
పట్టాభిరామ్ కమర్షియల్ సిండికేట్
తుని
మెయిగండ కామరాజు & సన్స్
రామచంద్రాపురం
వెంకట రమణ ఏజెన్సీస్

రాజమండ్రి
వెంకటరమణ మిల్ స్టోర్స్
కోటేశ్వర హార్డ్‌వేర్ & పెయింట్స్ సర్వీస్
శ్రీ రామా మిల్ స్టోర్
గొల్లలమామిడాడ
శ్రీ శాస్త్రి బరన్ స్టోర్స్
తణుకు
శ్రీ విజయదుర్గా మిల్ స్టోర్స్
శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ సర్వీస్
నిడదవోలు
శ్రీ రామకృష్ణ ఇంజనీరింగ్ కంపెనీ
కాకినాడ
అజంతా హార్డ్‌వేర్ స్టోర్స్
పెనుకొండ
శ్రీ వెంకట కనకదుర్గా మిల్ స్టోర్స్
పీలేరు
జాపిటర్ ఇంజనీరింగ్ కంపెనీ

ఏలూరు
శ్రీ లక్ష్మీ బరన్ స్టోర్స్
శ్రీ శ్రీనివాస మెషినరీ ఏజెన్సీస్
కాకి కోటేశ్వరరావు
గుడివాడ
శ్రీ వెంకట సత్యనారాయణ ఏజెన్సీస్
విజయవాడ
ఆసోసియేటెడ్ ఇంజనీర్స్
ప్రభుత్ ఇంజనీరింగ్ కంపెనీ
అప్పుర్ ఇంజనీరింగ్ కంపెనీ
వెల్డన్ మెషినరీ & స్పేర్స్
స్టాండర్డ్ ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రైజెస్,
శ్రీ రామకృష్ణ బరన్ సెంటర్
జె. హింద్ మెకానికల్ వర్క్స్
నాగ్ హార్డ్‌వేర్ సెంటర్
శ్రీ సత్యనారాయణ ట్రేడింగ్ కంపెనీ
ముదినేపల్లి
అగ్రికల్చరల్ ఇండస్ట్రీస్
శ్రీ వెంకటేశ్వర మెషినరీ స్టోర్స్
అర్గయ్యపేట
శ్రీ విజయలక్ష్మి మెషినరీ స్టోర్స్

చీరాల
కొప్పురవారి కోటేశ్వరరావు & కంపెనీ
చీరాల
నారెళ్ల సుబ్బయ్యగుప్త & కంపెనీ
గుంటూరు
శ్రీనివాస ట్రేడర్స్
నర్సారావుపేట
పిరా ఇంజనీరింగ్ కంపెనీ
సుందరం & కంపెనీ
ఒంగోలు
బొమ్మిశెట్టి వెంకటరావు
బొమ్మిశెట్టి కన్నయ్య బ్రదర్స్ & కంపెనీ
శ్రీమహాలక్ష్మి ఇంజనీరింగ్ కంపెనీ
తెనాలి
శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ
వెల్లూరు
వైద్య సుబ్బరామశెట్టి & కంపెనీ
గిరి ఇంజనీరింగ్ కంపెనీ
సాదు నారాయణరావు & కంపెనీ

ఉత్పత్తిదారులు :

అడిసన్ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు-2

(యు. కే., గ్రేట్ టూల్ మేకర్స్ అసోసియేషన్ వర్క్స్)

6 పట్టణాలు బంగ్లా సేనల వశం

1 వ పేజీ తరువాయి

ఢాకాకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

పశ్చిమ పాకిస్తాన్ సైన్యం తూర్పు పాకిస్తాన్ రైల్వే మార్గాలపై విచక్షణారహితంగా దాడులు జరపడంతో సిల్హెట్ జిల్లా అంతటా నిమోనియ దళాలు అస్తవ్యవస్థలకు గురయ్యాయని వార్త వచ్చింది.

పశ్చిమ పాకిస్తానీ సైనిక దళాల చేత నిర్వహించబడుతున్న పెక్కు పరిశ్రమలు, తనిఖీ కేంద్రాలపై నిమోనియ సైన్యం పెద్ద ఎత్తున దాడులు ప్రారంభించింది.

నిమోనియ సేనలు వీలయినన్ని ఎక్కువ పరిశ్రమలు గస్తీ కేంద్రాలను ఆక్రమించుకోడానికి వివిధ మార్గాలలో ముందుకు పుర

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నం. చైత్ర శు. అష్టమి 1971వ సం. ఏప్రిల్ 3, శనివారం
అ : క్షణం : క. 9.43, వుదు: రా.1.18, వర్జ్యం : క. 12.25 మొదలు 2.08 వరకు.

1971 శ సం. ఏప్రిల్ 4, ఆదివారం
అ : క్షణం : క. 11.10, వుదు : రా. 3.40, వర్జ్యం: ఉ. 10.05 మొదలు 11.50 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేయువి యొనరించిన
నరవర యుత్సవియను తన మనోనిధిపతుల దా
నొసులకు నవి పేయుకనిధి
సరాయణాను పరమ ధర్మప్రభుల కిల్లన్
(మహాభారతము)

శ్రీ విశ్వావసు నం. చైత్ర శు. అష్టమి
శని వారం

రాష్ట్రాలలో పరిస్థితి

మైసూరులో శ్రీ దేవరాజ అర్స్ మంత్రివర్గం పతనం అనంతరం ఉత్తరప్రదేశ్‌లోను, గుజరాత్‌లోను మంత్రివర్గాలు పడిపోయినాయి. ఉత్తరప్రదేశ్ ఎస్.వి.డి. మంత్రివర్గం, గుజరాత్‌లో సంస్థాకాంగ్రెసు మంత్రివర్గం — మైసూరులోలాగానే పార్టీ మార్పిడుల మూలంగా పతనం చెందాయి. బీహార్‌లో కూడా శ్రీ కర్పూరీ ఠాకూర్ మంత్రివర్గంపీద అవిశ్వాస తీర్మానం తెచ్చారు గాని, ఏ తీర్మానం చేతనూ ఆ తీర్మానం ఉపసంహరించుకోబడింది.

ఈ అస్థిరపాట్లు గూడా కొత్త కాంగ్రెసును వ్యతిరేకించే పక్షాలు అధికారంలోఉంటే, పార్టీ మార్పిడులతో కూలిపోవడం, లేక కొత్త కాంగ్రెసుకు చెందినవారు బీహార్‌లో లాగా ఆ ప్రభుత్వాన్ని పడగొడతామని బహిరంగంగా ప్రకటిస్తూ ఉండడమో జరుగుతూ రావడం చూస్తుంటే, లోక్‌సభ మధ్యంతర ఎన్నికల అనంతరం రాజకీయాల స్వరూపం ఇట్లా ఉంటుందిగాపుల్లు లని ఎవరికైనా అనిపించడం సహజం.

మరి దేశంలో ఎవరు చెబుతున్నా రాజకీయ సుస్థిరత్వం అవసరం అన్నమాటలే చెబుతున్నారు. కాని జరుగుతున్న పనులు అందుకు విరుద్ధంగా ఉంటున్నాయి. కొత్త కాంగ్రెసులో సంబంధంలేని రాష్ట్ర ప్రభుత్వాలు రాజీనామాలు ఇచ్చి పోయే పరిస్థితులు ఏర్పడ్డగల ధోరణులు ఈ పరిస్థితిలో ఇమిడి ఉన్నాయని, ఈ రకమైన ధోరణి దేశం సుస్థితికి ప్రోదిచేయడానికి సహకరించ కాజాలదని అనిపిస్తుంది.

పార్టీవారు ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామంటూ ముందుకు వస్తున్నారు. మైసూరులో గూడా కొత్తకాంగ్రెసు పరిస్థితి బాగుండలేదు. అక్కడ ఆ పార్టీలో అంతర్గత వివాదాలు సాగుతున్నట్లు తోస్తుంది.

ఇట్లా లోక్‌సభ ఎన్నికల అనంతరం రాష్ట్రాలలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఈ రకమైన పద్ధతులకు, పార్టీల సిద్ధాంతాలకు ఏమీ సంబంధం ఉన్నట్లు కన్పించదు. అసలు ఏ రకమైన ఆలోచనగాని ఈ పరిస్థితిలో ఉన్నట్లు తోచదు. అందువల్లనే దేశంలో ఆయారాష్ట్రాలకు సంబంధించి సంభవిస్తున్న పరిస్థితి ఒక విధమైన అవ్యవస్థగా గోచరిస్తున్నది. ఈ విషయాన్ని గూర్చి దేశ భాగ్యవిధాతలైన రాజకీయ వేత్తలు, ఇంకా ఇతరులు ఏవిధంగా ఆలోచిస్తున్నారో తెలియడం లేదు. కాని సరిగ్గా ఆలోచించని పక్షంలో దేశంలో రాజకీయం గా విపరీత పరిస్థితులు ఏర్పడ్డగల ధోరణులు ఈ పరిస్థితిలో ఇమిడి ఉన్నాయని, ఈ రకమైన ధోరణి దేశం సుస్థితికి ప్రోదిచేయడానికి సహకరించ కాజాలదని అనిపిస్తుంది.

స్వాతంత్ర్య పోరాటానికై అధిష్ఠానవర్గం ఏర్పాటు

బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటన: పాక్‌కు సహాయం చేయవలదని విదేశాలకు విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 2 : బంగ్లాదేశ్‌లో యుద్ధవరాలను తీర్చబూనికై ఒక అధిష్ఠానవర్గాన్ని ఏర్పాటుచేసినట్లు పత్రికా ప్రకటనలో బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

బంగ్లాదేశ్‌లో ఒకచోట నుండి ఈ ప్రకటన జారీ అయింది. దేశరక్షణకై విదేశాల నుండి అందిన ఆయుధాలను దేశ ప్రజల స్వేచ్ఛ ప్రయోగిస్తున్నందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం విచారం వెలిబుచ్చింది.

ఈ ఆయుధాలను శత్రువు విచక్షణారహితంగా వినియోగించుకుండా వివిధ దేశాల ప్రజలు తమ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురాగలరని తాము ఆశిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ విమానాలలో ఆ దేశం పైనికులు మామూలు దుస్తులు ధరించి ప్రయాణీకులవలె ప్రయాణం చేస్తున్నారు. వీరు బంగ్లాదేశ్ చేరి ప్రజలపై హత్యాకాండ జరుపుతున్నారు. అందుచేత పాకిస్తాన్ విమానాలకు భద్రతం అందజేసే సౌకర్యాలు రద్దు చేయాలని కూడా వివిధ దేశాలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

ఒక జాతిపై దారుణ హింసాకాండను జరుపుతున్న పాకిస్తాన్ సైన్యానికి సింహళం, బర్మాదేశాలు సహాయం చేస్తున్నాయంటే తమ ప్రభుత్వం నమ్మ లేకుండా ఉన్నదని కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ ప్రకటనలో తెలిపింది.

జెస్సోరినగరం బంగ్లాదేశ్ వశం

జెస్సోరినగరం (బంగ్లాదేశ్), ఏప్రిల్ 2 : పశ్చిమ పాకిస్తాన్ సైన్యాలు జెస్సోరి నగరం నుండి నిన్న కంటోన్మెంటు ప్రాంతానికి పారిపోయినవని, ఆ నగరాన్ని బంగ్లాదేశ్ విముక్తి దళాలు ఆక్రమించుకున్నట్లు యు. పి. ఐ. విలేకరి పాట్రిక్‌కెల్లన్ తెలియజేస్తున్నారు.

పాకిస్తాన్ దళాలు అనేక ఇళ్లను తగులబెట్టారని, ఖైదీలుగా స్త్రీలను, పిల్లలను తుపాకుల కత్తులతో (బయోనెట్‌లతో) పొడిచి చంపారని ఆయన అన్నాడు.

జెస్సోరినగరం విమోచన దళాల చేతులలోనే ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన తెలిపారు.

బాలల పరిహద్దు దాటి పత్రికా విలేకరులు జెస్సోరి నగరానికి వెళ్లి అక్కడ పాక్ సైనికులు జరిపివెళ్లిన ఘోరమైన అమానుషాలను స్వయంగా చూశారు. నిన్న ఉదయం పాలుగు గంటల వరకు ఈ నగరాన్ని పాక్ సైనికులు పహరాచేసుకుని ఉన్నారు. నిన్న సాయంత్రం వరకు విలేకరులకు మంటలు, పొగ కనిపిస్తూనే ఉన్నాయి.

మొన్న రాత్రి పాక్ సైనికులు వధించిన పౌరుల శవాలు విమోచనదళ సభ్యుడొకడు ఒక న్యాయవాది విలేకరులకు చూపించారు.

తెల్లటి నున్నంతో పట్లా వేసిన ఒక ఆశ్రమానికి లా ప్రతినిధి విలేకరులను తీసుకు వెళ్లారు. ఆ లోపల ఏడు శవాలు కనిపించాయి. వీరిలో ముగ్గురు స్త్రీలు, ముగ్గురు పిల్లలు, ఒక వృద్ధుడు ఉన్నారు. వీరంతా ఒక ధనిక కుటుంబం సభ్యులని ఆ ప్రతినిధి చెప్పారు. వీరి శరీరాలపై బయోనెట్‌లతో పొడిచిన గుర్తులు, తీవ్రంగా కొట్టబడిన గుర్తులు ఉన్నాయి.

జెస్సోరిలోని పాక్ దళాలు పూర్తిగా తరిమివేయబడానికి ఎక్కువ కాలం పట్టదని విముక్తి దళాల ప్రతినిధి అన్నారు.

ఉక్కు టోపీ ధరించిన తూర్పు పాకిస్తాన్ లిబరేషన్ దళ సభ్యుడు నడిపిన ట్రక్కులో ప్రయాణంచేసి యు. పి. ఐ. బ్రిటిష్ పెరిఫెరల్ బృందం సభ్యులు జెస్సోరినగరంలో తిరిగారు.

మిగిలిన బంగ్లాదేశ్‌లో ఏమి జరుగుతున్నదో జెస్సోరి ప్రజలకు తెలియనే తెలియటం లేదు. పశ్చిమ పరిహద్దు ప్రాంతాలపై వారికి అధికారం ఉన్నట్లు కనిపించటంలేదు. అక్కడ విద్యుచ్ఛక్తి లేదు. రవాణా అతి కష్టంగా ఉన్నది. ఆహారం ఒక సమస్య అయినది అని విలేకరులు తెలుపుతున్నారు.

అవామీలీగ్ పట్ల భారత్ సానుభూతికి పశ్చిమ పాక్ ఆక్రోశం

అగర్తలా, ఏప్రిల్ 2 - అవామీలీగ్‌పట్ల సౌభ్యసూచకం పట్ల భారత్ సానుభూతి ప్రకటించడం పట్ల పశ్చిమ పాకిస్తాన్ సైనికులు, తూర్పు పాకిస్తాన్‌లోని హింసకుల పట్ల పక్షపాతరహితంగా దాడి జరుపుతున్నట్లు నిన్న ఇక్కడకు అధికారయుతంగా అందిన వార్తలు తెలుపుతున్నవి.

బంగ్లాదేశ్ ప్రజలు ఎవరూ ఇంత వరకు భారత్‌లో ఆశ్రయం కోరలేదని వెల్లడి

కలకత్తా, ఏప్రిల్ 2 : మార్చి 26వ బంగ్లాదేశ్‌పై పాక్ సైనికుల దాడి ప్రారంభం అయింది లగాయితు, ఇంతవరకు బంగ్లాదేశ్‌నుండి ఒక్కరు కూడా భారత్‌లో ఆశ్రయం కోరలేదని, ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

మత వివక్ష లేకుండా, ఆశ్రయం కోరిన వ్యక్తులందరికీ ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి కేంద్రం ఇదివరకే ఆదేశించింది.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలి

విజయవాడ మేధావుల పదస్సు తీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 2 బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించాలని అలాగే అభ్యుదయ శక్తులన్నీ కూడా గుర్తించాలని అక్కడికి భారత సైన్యాలు కదలక వెళ్లాలనీ పిలుపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన మేధావుల సదస్సులో ఏకగ్రీవంగా తీర్మానించింది. ఏమున్నూరు కొట్ల బంగ్లాదేశ్ ప్రజలు తమ ప్రజాస్వామ్య హక్కుల కోసం జరుపుతున్న వీరోచిత పోరాటానికి భారత ప్రజల సంపూర్ణ సహకారం లభించగలదని ఆ తీర్మానంలో స్పష్టం చేయబడింది. ప్రాణాల సంకటం లెక్క చేయకుండా పోరాడుతున్న ప్రజల దేశభక్తికి, త్యాగనిరతికి తమ హర్షం ప్రకటించి, ఈ మహా విప్లవ సంగ్రామంలో అసువుల బాసిన అమర వీరులకు తమ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు అక్కడ ప్రజలకు తమ సానుభూతి అందచేస్తూ తీర్మానించింది.

శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ అధ్యక్షతన నిన్న సాయంకాలం హోటల్ దుర్గా భవనంలో జరిగిన మేధావుల సదస్సులో శ్రీ ఆర్. జె. కె. ప్రసాద్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ కొసరాజు బాపిరెడ్డి తీర్మానాన్ని బలపరచారు. శ్రీయుతులు వి. వి. కృష్ణారావు డాక్టరు బండారు శంకర్, కాట్రగడ్డ నరసయ్య తుర్లపాటి కుటుంబరావు, కల్వూరి బసవేశ్వరరావు, గొట్టిపాటి మురళీమోహన్ ప్రసంగించి తీర్మానానికి కల కారణాలను, విప్లవ స్వరూప స్వభావాలను, దాని పరిణామాలను, భారత్ ప్రజల ప్రభుత్వ బాధ్యతను వివరించారు. శ్రీ ఆడుసుమిల్లి పూర్ణచంద్రరావుందన సమర్పణ చేశారు.

రెడ్‌క్రాస్ విమానానికి అనుమతి నిరాకరణ

పాక్ అధికారుల చర్య: ఎనిమిది టన్నుల ఔషధాలతో విమానం బీరుట్‌కు మళ్ళింపు

జెనీవా, ఏప్రిల్ 2 : ఎనిమిది టన్నుల ఔషధాలు, ప్రజల చికిత్సా పరికరాలతో నిన్న కరాచీలో దిగిన తమ విమానాన్ని బీరుట్‌కుమళ్లించాలని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం నిర్ణయించింది.

ఈ విమానం తూర్పు పాకిస్తానులో దిగడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించని కారణంగా పై నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ విషయమై చర్చలు కొనసాగుతున్నాయి.

బ్రిటిష్ జాతీయుల తరలింపునకు ఏర్పాట్లు

లండన్, ఏప్రిల్ 2 : తూర్పు పాకిస్తాన్‌లో నివసిస్తున్న బ్రిటిష్ జాతీయులు అక్కడి నుంచి వెళ్ళిపోదలచుకున్నట్లయితే అందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని నిన్న తెలియజేయబడింది. ఈ మేరకు ఒక సందేశం ప్రసారము చేయాలని విదేశీ, కామన్వెల్త్ వ్యవహారాల శాఖ నిన్న బి. బి. సి. ని కోరింది.

ఢాకాలో 387 మంది, చిటగాంగ్‌లో 58 మంది, సిల్హెట్‌లో 30 మంది బ్రిటిష్ జాతీయులు ఉన్నారు.

వీరి తరలింపునకు సైనిక అధికారులు సహాయపడగలరని పాకిస్తాన్ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వానికి హామీ ఇచ్చింది.

జపాన్ వైఖరి

టోక్యో, ఏప్రిల్ 2 : జపాన్ ప్రభుత్వం గత రెండు రోజులుగా ఢాకాలోని తమ కాన్సులేట్ జనరల్‌తో సంబంధాలను కోల్పోయింది. అందుచేత అక్కడి తాజా పరిస్థితి గురించి ఏమీ తెలియలేదు.

తూర్పు పాకిస్తాన్‌లో పరిణామాలపై జపాన్ ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు. బహిరంగంగా ప్రదర్శనలు జరిపేందుకు తూర్పు పాక్ విద్యార్థులు అది అనుమతించలేదు. 1965లో భారత్—పాకిస్తాన్ పోరాటం సమయములో పాకిస్తాన్ విద్యార్థులు ప్రదర్శనలు జరపడానికి ఆంత గ్రబ్బింది ఏమీ కలుగలేదు.

తూర్పుపాక్ సంఘటనలు: పశ్చిమ పాక్ ప్రజలకు తెలియని స్థితి

విదేశీ యాత్రికుల వెల్లడి

హోబ్జార్, ఏప్రిల్ 2 - పశ్చిమ పాకిస్తాన్‌కో మామాలోలాలు పర్యటించి, పాకిస్తాన్ వారు పరిపాలనలోనుండి భారత్‌లోనికి ప్రవేశించిన 26 మంది విదేశీ యాత్రికులు నిన్న విలేకరులతో మాట్లాడుతూ, తూర్పు పాకిస్తాన్‌లో సంఘటనలు పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రజలకు ఏమీ తెలియకుండా పాకిస్తాన్ ప్రభుత్వం రహస్యంగా వుంచటం తమకు విభ్రమం కలిగిస్తున్నదని పేర్కొన్నారు.

పై విదేశీయాత్రికుల బృందంలో, లండన్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ఒక కెనడా మహిళ తూర్పు పాకిస్తాన్‌లో జరిగే సంఘటనల గురించి పశ్చిమ పాకిస్తాన్ పత్రికలు వక్రపాత ధోరణిలో వ్రాస్తున్నట్లు తెలియచేశారు.

తాము పాకిస్తాన్‌లో వుండగా, తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న సంఘటనల గురించి ఒక్క ఆకాశవాణి (ఆలిండియా రేడియో) ద్వారా మాత్రమే తెలుసుకోవగలిగామని ఆమె అన్నారు.

ఆకాశవాణి ప్రసారాలు విశ్వసనీయమని మీరు ఏమి ఆధారంగా భావించారు? అని అడగ్గా, సైనికాధికారులకు భయపడి దొంగచాటుగా ఆకాశవాణి వార్తలు వినే పశ్చిమ పాకిస్తాన్‌లోని పాకిస్తానీలే ఆ విధంగా భావించారని, ఆమె చెప్పారు.

అక్కడ స్వాతంత్ర్యం కోసం పోరాటంజరిపే వారికి స్వాతంత్ర్యం అంటే ప్రీతి పుట్టే రోజులన్నీ మిడ్డుకు ఇవ్వాలని ఆమె అన్నారు. అమాయకులు, నిరాయుధులు అయిన తూర్పు పాకిస్తాన్ ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరిపే ఘోర కృత్యాలను ఖండించాలని కూడా ఆమె అన్నారు.

ప్రశాంతత నెలకొన్నది

తూర్పుబెంగాల్ పరిస్థితిపై రేడియో పాకిస్తాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : తూర్పు పాకిస్తాన్‌లో ఢాకా, చిట్టగాంగ్‌లతో సహా ప్రధాన పట్టణాలన్నింటిలోను, ప్రశాంతత కొనసాగుతున్నదనీ, గ్రామీణ ప్రాంతం అంతటిలోను ప్రశాంతత నెలకొని వున్నదనీ రేడియో పాకిస్తాన్ నిన్న ప్రకటించింది.

ఎట్టి సంఘటన జరిగినట్లు కూడా వార్త లేదనీ, ఢాకాలో ఎక్కువగా దుకాణాలు తెరువబడినవనీ, కొనేవారి సంఖ్య రోజు రోజుకు ఎక్కువ అవుతున్నదనీ ఈ రేడియో ప్రకటించింది.

కడచిన కొద్ది రోజులనుంచీ, పాకిస్తానీ పతాకాలు, అనేక గృహాలపై ఎగురవేయబడటం కనిపించిందనీ, కార్లు, టాక్సీలు, రిక్షాలయజమానులుకూడా పాకిస్తాన్‌పతాకాలను తమ శకటాలపై ఎగుర వేస్తున్నారనీ పాక్ రేడియో ప్రసారం చేసింది.

పట్టణాలలో పౌరులు తమ ఇండ్లవద్ద లోపలికి వున్న అడ్డంకులను, అంటివరకు తొలగించటం ఒరక్కపోతే, తొలగించి వేయాలని ఒక పెద్దవరకు కూడా ప్రసారం చేయబడింది. అడ్డంకులు తొలగింపును నిరోధించే వారిని కాల్చి వేయటం జరుగుతుందని కూడా, సైనిక శాసనం నిబంధనను ఉదాహరిస్తు రేడియో హెచ్చరించింది.

1970, పాకిస్తాన్ జాతీయ సర్వీసు ఆర్డినెన్సు క్రింద, తమ సేవలను వినియోగించుకోవలసిందిగా దరఖాస్తు పెట్టుకొన్న వారందరికీ, సైనిక విధులలో చేరవలసిందిగా నోటీసులు పంపబడగలవని ఇస్లామాబాద్‌లో చేయబడిన ప్రకటన ఉదాహరిస్తూ రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసింది.

తగిన వయోపరిమితిలో వుండి, మెట్రిక్యులేషన్ పాసయి వుంటే జాతీయ సర్వీసుకు అర్హులు అవుతారని ఆ ప్రసారంలో వివరించారు.

కొత్త రిక్రూట్‌లు, లాహోర్‌లో అప్పుడే, ప్రాథమిక సైనిక శిక్షణలో నాల్గు సభాగం పూర్తి చేసినట్లు రేడియో ప్రకటించింది.

వెస్టిండీస్‌కు 3 వికెట్లు నష్టం:224పరుగులు

లిఖ్యత

బ్రిడ్జిటౌన్, బార్బడోస్, ఏప్రిల్ 2 : భారత, వెస్టిండీస్‌ల మధ్య నాల్గవ క్రికెట్ టెస్టు నిన్న ఇక్కడ ప్రారంభమైనది. వెస్టిండీస్ జట్టు టాస్‌ను కోల్పోయి బ్యాటింగ్‌సు ప్రారంభించి మొదటి రోజు ఆటలో పరుగుల కోసం పెనుగులాడవలసి వచ్చింది. ఆ జట్టు 328 నిముషాలలో 224 పరుగులను మాత్రమే చేయగలిగింది. భారతజట్టు నాయకుడు అజిత్ వడేకర్ టాస్‌ను స్వీకరించి గెలుచుకోవడం ద్వారా నిన్న తన 30వ జన్మదినోత్సవమును జరుపుకొన్నాడు. ఇంతకుముందు జరిగిన టెస్టులలో అతడు టాస్‌ను గెలుచుకోలేకపోయాడు. వెస్టిండీస్ దాడి ధాటిని తగ్గించడం కోసమా అన్నట్లు బ్యాటింగ్ అవకాశాన్ని అతడు వెస్టిండీస్ జట్టుకు వదిలేశాడు. వెస్టిండీస్ మొదటి రోజు ఆటలో మూడు వికెట్లను మాత్రమే కోల్పోయినప్పటికి ఎక్కువ పరుగులు చేయలేకపోయింది.

వడేకర్ నిర్ణయం ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే సత్ఫలితాన్ని ఇచ్చింది. ఆజిత్ ఆలీ అయిదో వోవర్‌లో రాయ్ ఫ్రెడెరిక్స్‌ను అవుట్ చేశాడు. అప్పటికి వెస్టిండీస్‌కు వాలుగే పరుగులు అయినాయి.

ఆ తరువాత భారతీయ బవులర్లు వికెట్లను పడగొట్టలేకపోయినప్పటికీ స్కోరు పెరుగకుండా నిరోధించగలిగారు. భోజన విరామ సమయానికి వెస్టిండీస్‌కు 67 పరుగులు వచ్చాయి. ఆ తరువాత బ్యాట్స్‌మన్ పుంజుకొన్నారు. బేడీ, వెంకటరాఘవన్‌ల బవులింగ్‌లో స్కోరు వేగంగా పెరిగిపోయింది. ఫీల్డింగ్‌లో కూడా లోపం ఇందుకు కారణం కావచ్చు.

స్కోరు వివరాలు : వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ : ఫెడరిక్స్—1, లూయిస్—88, కన్హాయ్—85, జేసీ— (బ్యాటింగ్)—25 సోబర్స్— (బ్యాటింగ్)—21, ఆదనం —4. మొత్తం మూడు వికెట్ల నష్టానికి 224 పరుగులు.

రంజీట్రోఫీ ఫైనల్స్

బొంబాయి, ఏప్రిల్ 2 : బొంబాయి, మహారాష్ట్ర జట్ల మధ్య రంజీట్రోఫీ క్రికెట్ ఫైనల్స్ నేడిక్కడ ప్రారంభమైనాయి. బొంబాయి జట్టు టాస్‌ను గెలుచుకుని బ్యాటింగ్ ప్రారంభించింది. భోజన విరామ సమయానికి మూడు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది.

బీహార్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఉపసంహరణ

పాట్నా ఏప్రిల్ 2 :బీహార్ ప్రభుత్వంపై శాసనసభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షాలు నేడు ఉపసంహరించుకున్నారు. శాసన సభ నిరవధికంగా వాయిదా పడింది.

అవిశ్వాస తీర్మానం ఉపసంహరింపబడటంతో ప్రభుత్వానికి బలాబలాలు తేల్చుకునే అవసరం తప్పింది.

ప్రతిపక్షాలైన కొత్త కాంగ్రెసు, సి.పి.ఐ. పి.ఎస్.పి లు నిన్న అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు వోటీసు యిచ్చాయి. నేడు దీనిని ఎందుకు ఉపసంహరించుకుంటున్నారో వారు పేర్కొనలేదు.

మాజీ ముఖ్య మంత్రి శ్రీ అంబికా ప్రసాద్ సింగ్‌సు రాష్ట్ర ఆర్థిక సంస్థకు అధ్యక్షుడుగా నియమించటంపై నేడు సభలో ప్రతిపక్షాలు పెద్ద సభలా లేవదీయుటంతో సభ 40 నిముషాలు వాయిదా పడింది.

తూర్పు బెంగాల్‌లో రక్తపాతం నివారణ: రష్యాకు భారత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2- తూర్పు బెంగాల్‌లో రక్తపాతం నివారణకు పాకిస్తాన్‌తో తమకు గల సంబంధాలను ఉపయోగించవలసిందిగా సోవియట్ యూనియన్‌ను కోరింది.

భారత రాయబారి శ్రీ డి. పి. ధార్ మొన్న సోవియట్ విదేశాంగశాఖ కార్యాలయం వద్ద రెండు గంటలపాటు జరిపిన సమావేశంలో ఈ కోరిక వ్యక్తం చేయబడినట్లు విశ్వసించబడుతున్నది.

తూర్పు బెంగాల్‌లో విచ్ఛిన్నకరంగా పెరుగుతున్న హింసాకాండను వ్యతిరేకించి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి భారత్ జరిపే ప్రయత్నంలో ఇదొక భాగంగా భావించబడుతున్నది. 1966లో తాష్కెంట్ సమావేశాన్ని జరిపించి భారత్ పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకు రావడానికి తోడ్పడ వున్నందున సోవియట్ యూనియన్‌కు ఉపఖండంలో ప్రత్యేక ప్రతిపత్తి కలదు. అందువలనే భారత దేశం రష్యాను ఇలా కోరింది.

తూర్పు బెంగాల్‌లో ప్రజ్వరిల్లిన జాతీయ స్వాతంత్ర్యోద్యమం సోవియట్ సామ్రాజ్యాలకు అటే అవటే సంఘటనలను ప్రభావితం చేయగలదో వ్యక్తమయినది. పరిస్థితి ప్రశాంతంగా వుండేట్లు చూడటానికి, పాకిస్తాన్ అధికారులు తాము అనుసరించే వ్యవస్థను మార్చుకుంటే తప్ప పరిస్థితి అదుపులోకి వచ్చే అవకాశాలు లేవని సోవియట్ యూనియన్ భావించినట్లు తెలియవచ్చింది.

పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించడం పట్ల, రష్యాలో దిగ్భ్రాంతి, ఆవేదన కలిగాయి. ఎందుకంటే పరిష్కారం కనుచూపు మేరలో వున్నట్లు వార్తలు వెలువడి అంతకుముందు అందినవి.

పరిస్థితి వరకల్పలు విలువిడియించి తూర్పు బెంగాల్‌లో తిరిగి రాజకీయ సంభాషణలు జరిగేలా చూడాలని రష్యా వాంఛిస్తున్నది. ఇటువంటి చిక్కు పరిస్థితులలో పరాయి శక్తులు తమ స్వార్థం ఆశించి కల్పించుకునే అవకాశాలున్నవి కూడ రష్యా అందోళన చెందుతున్నది.

పాకిస్తాన్ సంఘటనలను గురించి పాశ్చాత్య ప్రత్యామ్నాయ ప్రతినిధులకు వివరిస్తూ వున్నది. అయితే రష్యాలోని తమ ప్రతినిధుల ద్వారా సోవియట్ యూనియన్ వార్తలు రాబట్టుతున్నది.

పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించడం పట్ల, రష్యాలో దిగ్భ్రాంతి, ఆవేదన కలిగాయి. ఎందుకంటే పరిష్కారం కనుచూపు మేరలో వున్నట్లు వార్తలు వెలువడి అంతకుముందు అందినవి.

పరిస్థితి వరకల్పలు విలువిడియించి తూర్పు బెంగాల్‌లో తిరిగి రాజకీయ సంభాషణలు జరిగేలా చూడాలని రష్యా వాంఛిస్తున్నది. ఇటువంటి చిక్కు పరిస్థితులలో పరాయి శక్తులు తమ స్వార్థం ఆశించి కల్పించుకునే అవకాశాలున్నవి కూడ రష్యా అందోళన చెందుతున్నది.

అఖిలభారత ముస్లిం లీగ్ అధ్యక్షుడు డాక్టరు ఎ. ఎమ్ ఫరీదీ ఒక ప్రకటన చేస్తూ అమాయకులను తూర్పు బెంగాల్ ప్రజల దారుణ హత్యాకాండను ఖండించకుండా వుండటం కూడ కాముకుడయిన ప్రత్యక్షత కూడా ఖండించవలసి వున్నదని అన్నారు.

సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘం నిన్న ఒక తీర్మానంచేస్తూ పశ్చిమ పాకిస్తాన్ సైనిక పాలకులకు అన్ని రకాల సైనిక సహాయాన్ని నిలిపివేయవలసిన ఆవశ్యకత గురించి విదేశీ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జోధ్‌పూర్‌లో నిన్న జోధ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన వెయ్యిమంది విద్యార్థులు బంగ్లా దేశ్‌లోని స్వాతంత్ర్యయోధులతో సంఘీభావాన్ని ప్రకటిస్తూ పూర్వగింపు జరిపారు.

భారత కమ్యూనిస్టు పార్టీ పశ్చిమబెంగాల్ శాఖ కార్యవర్గం నిన్న కలకత్తాలో ఒక తీర్మానం ఆమోదిస్తూ అభివృద్ధి నిరోధక సైనిక నుటా బెంగాలీ ప్రజలనువిచక్షణా రహితంగా, దారుణంగా హత్య చేయడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తంచేసింది. సరిహద్దు ప్రాంతాలలో వలంటీర్ దళాలను వెంటనే సమీకరించాలని కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

అఖిలభారత ముస్లిం మజ్లిస్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ అహ్మద్ అజ్జాతార్ రషీద్ తెలియజేశారు. ఢాకాలో రేడియో కేంద్రాన్ని పాక్ సైన్యం ధ్వంసం చేసినట్లు తెలియచేసింది.

పశ్చిమ బెంగాల్‌లో 17 మంది పశ్చిమ పాక్ సైనికుల అరెస్టు

కలకత్తా, ఏప్రిల్ 2 : బంగ్లాదేశ్‌లో మార్చి 26 న పోరాటం ప్రారంభమయిన తర్వాత 17 మంది పశ్చిమ పాకిస్తానీ సైనికులు పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించారు.

అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ పత్రికలవారికి ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఈ సైనికులను వెంటనే నిర్బంధంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరంతా ఈ దేశంలో విచారణకు లోపపడతారని కూడా ఆయన చెప్పారు.

పశ్చిమ పాక్ సైనికులు భారత్ భూభాగంలో ప్రవేశించగానే వారిని అరెస్టు చేసి నిరాయుధులను చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ సైనికులు సరిహద్దులను దాటి పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించడంలో గూఢార్థమేదైనా వున్నదా అని అడుగగా బహుశా వారు దారి తప్పి వుంటారని ఆ ప్రతినిధి సమాధానమిచ్చారు.

ఇటాలియన్ జర్నలిస్టు పై కాల్పులు

అగర్తలా, ఏప్రిల్ 2 : పశ్చిమపాకిస్తాన్ సైనికుల మెప్పు కొమిల్లా పట్టణంలో ఒక ఇటాలియన్ పత్రికా రచయితపై కాల్పులు జరిపారని ఆలస్యంగా ఇక్కడకు అందిన వార్తల్లో తెలిసింది. ఆ పత్రికా రచయిత ప్రస్తుతం కొమిల్లా సైనిక ఆసుపత్రిలో వున్నారు.

సైనిక స్థావరంలో ఢాకా రేడియో

క్రిష్ణనగర్, ఏప్రిల్ 2 : ఢాకా రేడియో సేరిలు జరుగుతున్న ప్రసారాలు విజయవాడ ఢాకా మధ్య అనగడం లేదని, ఢాకాకు నేడు పైన్నల్ దూరంలో వున్న ఒక సైనిక స్థావరం నుంచి ఈ ప్రసారాలు వస్తున్నాయని, కరాచీ రేడియో వార్తలను ఈ కేంద్రం రిలే చేస్తున్నదని జాతీయ శాసనసభ సభ్యుడు శ్రీ అబూ అహ్మద్ అజ్జాతార్ రషీద్ తెలియజేశారు. ఢాకాలో రేడియో కేంద్రాన్ని పాక్ సైన్యం ధ్వంసం చేసినట్లు తెలియచేసింది.

దినఫలం

నూతన వ్యవహారాలకు — ఏప్రిల్ 3 శనివారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది. 4 ఆదివారంమధ్యాహ్నం గం 11.10 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు — ఏప్రిల్ 3 శనివారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. (వజ్రయోగం మంచిది). 4 ఆదివారం మధ్యాహ్నం గం. 11.10 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది (శ్రీవత

ఉస్మానియా బి. టెక్. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 2: 1971 జనవరిలో ఉస్మానియావిశ్వవిద్యాలయంవారు నిర్వహించిన బి. టెక్. పరీక్షా ఫలితాలను ఈ దిగువ ప్రకటిస్తున్నాము.

బి. టెక్. రెండవ సంవత్సరం (కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల మినహాయించి) ఉత్తీర్ణులయిన అభ్యర్థుల జాబితా.

ఉత్తీర్ణులు: 36 నుండి 40 43 నుండి 64

రెండుకంటే ఎక్కువ సబ్జెక్టులలో తప్పిన అభ్యర్థులు పై తరగతిలోకి వెళ్ళడానికి అనుమతించారు. అయితే వారు తప్పిన సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కానిచో పై తరగతి పరీక్షలకు హాజరు కావడానికి వీలు లేదు. కొన్నిచోట్ల తప్పిన సబ్జెక్టులు వివరించారు.

నెం.	తప్పిన సబ్జెక్టు
41	కెమిస్ట్రీ ఇంజనీరింగ్
42	మెటలర్జికల్ ఇంజనీరింగ్

1971 ఏప్రిల్ 10 తరువాత కళాశాల ప్రిన్సిపాల్ నుండి మార్కుల జాబితాను పొందవచ్చును.

ఎంట్రెన్సు పరీక్ష

1970 డిసెంబరులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంట్రెన్సుపరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల జాబితానెంబర్లు ఈ దిగువ ప్రకటిస్తున్నాము.

అరబిక్: 1 3 నుండి 11 13 14 16 17 18 21 23 24 26 28 31 నుండి 50 52 55 56 57 59 60 62 నుండి 66 68 69 71 72 73 75 77 78.

హిందీ: 79 నుండి 85 89 91 92

పర్షియన్: 94 95 96.

సంస్కృతం: 97 101 02 03 10 12.

తెలుగు: 122 నుండి 27 30 32 33 34 36 38 40 41 43 44 46 47 48 50 నుండి 56 58 62 నుండి 65 67 68 73 74 76 77 85 88 89 91 94 95 నుండి 98 209 10 12 13 18 23 నుండి 30 33 39 42 43 45 46 47 52 53 56 58 59 61 62 64 65 67 68 69 71 74 75 78 80 84 నుండి 87 91 93 95 97 98 300 04 06 10 11 15 16 17 22 నుండి 29 34 నుండి 37 40 41 46 నుండి 60 62 63 66 నుండి 73 75 నుండి 78 85 87 88 90 91 93 95 96 99 400 04 06 నుండి 10 12 నుండి 17 19 20 22 నుండి 31 33 34 36 37 39 43 44 45 49 నుండి 55 57 58 61 64 67 71 81 82 84 నుండి 89 93 94 95 502 06 07 08 10 17 18 19 21 23 25 నుండి 29 31 32 33 35 నుండి 41 44 45 48 49 51 59 62 64 65 67 68 70 71 75 77 78 81 82 84 99 603 04 07 12 13 15 18 నుండి 22 26 28 29 31 34 36 39 40 42 43 46 47 52 నుండి 59 61 63 64 67 నుండి 76 79 80 81 83 88 నుండి 91 94 724 26 27 28 30 32 33 36 39.

ఉర్దూ: 699 నుండి 703 05 06 08 నుండి 11 13 నుండి 17 22 23 38.

93 120 21 21—ఎ 202 03 04 17, 22 32 37 41 44 57 60 63 70 76 96 309 14 19 20 31 39 65 558 61 94 95 600 01 02 05 06 10 44 48 49 50 60 725 35 నెంబర్ల అభ్యర్థుల ఫలితాలు విలువరుల చేశారు.

1971 ఏప్రిల్ 12 వ తేదీ తరువాత ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ నుండి మార్కుల జాబితాలు పొందవచ్చును.

1971 ఏప్రిల్ 12 తరువాత యితేవేటు అభ్యర్థుల యింటి అడ్రసుకు మార్కుల జాబితాలు పంపుతారు.

రాష్ట్రాలకు యితోధిక స్వపరిపాలన

డి.ఎం.కె. కోరుతున్నట్లు కరుణానిధి పునరుద్ఘాటన

మద్రాసు, ఏప్రిల్ 2: భారతదేశ సమైక్యతకు కాపాడవలసి, తమిళనాడులో త్వరలో జరగనున్న ప్రజల తీర్పునుబట్టి తమ రాష్ట్రం విడి ఇతరులకు అప్పగించిన ప్రతిపత్తి ఉంటాయనే డి. ఎం. కె. కోరుతున్నదని తమిళనాడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు పునరుద్ఘాటించారు.

ఇటీవల అసెంబ్లీ తమ ప్రసంగంలో తూర్పు పాక్ పరిస్థితిని ప్రస్తావించి భారత దేశంలో కూడా అటువంటి పరిస్థితి కలుగకపోవడానికి కారణం రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి కలిగించడమే అని అన్నారు. అయితే ఈ విషయాలను పలువురు విమర్శించారని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రస్తావించి ఆ విమర్శలకు సమాధానం చెప్పారు.

ప్రతిపక్షాలు కోరితే బంగ్లాదేశ స్థితిపై వారితో చర్చలు

లోక్‌సభలో ప్రధాని హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ప్రతిపక్ష నాయకులు కోరినట్లయితే అవసరమైనప్పుడల్లా వారితో తాము తూర్పు బెంగాల్ పరిస్థితిపై తాము చర్చలు జరుపగలమని ప్రధాని నేడు లోక్‌సభలో తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని చెప్పిన సమాధానంలో తూర్పు బెంగాల్ పరిస్థితి గురించి ప్రస్తావన లేకపోవటంపట్ల ప్రతిపక్ష నాయకుడు అభ్యంతరము తెలిపారు.

సభవారు తమ భావాలను సమష్టిగా ఒక తీర్మానం ద్వారా తెలిపారని శ్రీమతి గాంధి అన్నారు. ఈ విషయమై సభ్యులకు వ్రాతికల ద్వారా అన్ని విషయాలు తెలుస్తున్నాయి. అంతకన్నా తాము ఏమి చెప్పలేమని ప్రధాని అంటూ బుద్ధిపూర్వకంగా ఆనిక విషయాన్ని తమ ప్రసంగంలో విమర్శించలేదని అన్నారు.



హైదరాబాద్‌లో కార్మికశాఖ భద్రత ఉత్పత్తిసంస్థ నిర్వహించిన పోటీలలో సేఫ్టీ అవార్డును రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ సి. సంజీవరెడ్డి బహూకరించినప్పటి చిత్రం.

ధరల అదుపునకు చర్యలు: ప్రధాని వివరణ

1 వ పేజీ తరువాయి

ప్రజల సౌభాగ్యానికి ప్రతీక అని అన్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళిక, ఇతర పార్టీల ఎన్నికల ప్రణాళికలను పరిశీలించిన తర్వాత ప్రజలు తమ తీర్పునిస్తారన్నారు.

తమ రాష్ట్రం విషయంలో విపక్ష చూపు బదులాయిందని మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ చేసిన ఆరోపణను శ్రీమతి గాంధి ఖండించారు. పెక్కు సమస్యలతో దేశం అత్యంత మందరమైన ప్రాంతాలలో ఒకటైనప్పటికీ ఆ రాష్ట్రం విషయం విచక్షణ చూపడం కాని, కానాలని నిర్లక్ష్యం చేయడం కాని జరగలేదని ఆమె అన్నారు.

కేరళలో మన్నితమైన వరికరాల తయారీ ఫ్యాక్టరీ, మరొక ఫ్యాక్టరీని అమలు జరపని విషయం వాస్తవమని, పూర్ పరిశీలనలో ఫ్యాక్టరీల నిర్మాణం అవాంఛనీయమని భావించబడిందని ఆమె అన్నారు.

పారిశ్రామిక కార్యక్రమాలను ప్రభుత్వం మ్రుటికప్పుడు పరిశీలన జరిపి, కొత్త పరిస్థితికి అనుగుణంగా వాటిని సర్దుబాటు చేయాలని అన్నారు.

గుత్తపెట్టుబడులు, పరిమిత వాణిజ్య చట్టం, సవరించిన లైసెన్సింగ్ విధానాలపై సభ్యుల విమర్శలను శ్రీమతి గాంధి తిరస్కరించారు. పెద్ద పారిశ్రామిక సంస్థలపై పరిమితిని విధించడానికి ఇవి ఉద్దేశింపబడినవని, అయితే పెద్ద పారిశ్రామిక సంస్థల విస్తరణను పూర్తిగా నిషేధించలేదని, కొన్ని పరిమితులకు లోబడి ఇవి విస్తరింపబడవచ్చునని ఆమె అన్నారు.

అధికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రేషన్ స్వావలంబనం చేయడం వీటి వెనుక గల మరొక విధాన లక్ష్యమని ఆమె చెప్పారు.

ఎన్నికలకు ముందు, ఎన్నికల సమయంలోను కోట్లాది రూపాయలు విలువగల పారిశ్రామిక లైసెన్సులను ప్రభుత్వం జారీ చేసిందన్న ఆరోపణ ప్రతిపక్షాలు ప్రారంభించిన అసత్యపు ప్రచారంలో భాగమని శ్రీమతి గాంధి వర్ణించారు.

పాడాడిగా కాని, మూలధనపెట్టుబడిని తప్పించి కాని ఏమీ చర్య తీసుకోవడం జరగలేదని, ప్రభుత్వం ఒక వైపు లైసెన్సులు జారీ చేస్తున్నదని అంటూ, మరో వైపు లైసెన్సుల మంజూరులో జాప్యం చేస్తున్నదని ఆరోపించడం వింతగా వున్నదని ఆమె అన్నారు.

లైసెన్సుల మంజూరులో జాప్యంవల్ల పారిశ్రామికాభివృద్ధి కుంటుపడిందని ఎన్నికల సమయంలో కూడా ఆరోపణలు వచ్చినవని ఆమె చెప్పారు.

పారిశ్రామిక లైసెన్సుల మంజూరు సంఖ్య పెరిగిందని, కాని పారిశ్రామిక ప్రణాళికలో మెరుగుదలే దీనికి కారణమని ఆమె అన్నారు.

వాణిజ్య పంటలఉత్పత్తి పెరగక పోవడం ధరల పెరుగుదలకు ముఖ్యకారణమని శ్రీమతి గాంధి అన్నారు. దుర్భిక్ష కారణంగా ప్రభుత్వం ఆహారోత్పత్తి పెంపుదలకు తనశక్తి వంతటిని వినియోగించవలసి వచ్చిందని, అందువల్ల ఇతర పంటలకు తగిన సహాయం అందలేదని ఆమె చెప్పారు.

దేశంలో ఆహార పదార్థాల ధరలు నిలకడగా వుండడాన్ని బట్టి ఆహారోత్పత్తి పెంపుదలలో ప్రభుత్వం విధానాలు విజయవంతమైనవని విషయం బుజువు అయిందని ఆమె అన్నారు.

వాణిజ్య పంటల ఉత్పత్తి పెంపుదలకు, వాటి ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని తలపెట్టిందని ఆమె సభ్యులకు హామీ ఇచ్చారు.

అభివృద్ధి పథంలో వున్న దేశంలో ఒక రంగంలో ధరల పెరుగుదల ప్రభావం ఇతర రంగాలపై కూడా వుంటుందని స్వల్ప కాలిక వైపున పరిగణాన్ని ప్రజలు కోరకుండా వుండడం ముఖ్యమని ఆమె అన్నారు.

లైసెన్సుల ఉత్పత్తికి సహాయకమైన ధర చెల్లించాల్సిన పంపిణీ వ్యవస్థ ఖరీదుల సంబంధాలలో ధరలు కొంత పెరిగినవని ఆమె తెలిపారు.

అంతే అదేమరుయంలో చిన్న రైతులు, భూమిలేని కార్మికులు, ఆదివాసులు ప్రేయస్సుకు పాలు కలుగకుండా చూడడం అవసరమని, ప్రభుత్వం ఉత్పత్తిదారులు, వినియోగదారులకి మధ్యవర్తిత్వం కుదర్చవలసి వున్నదని ఆ విధంగానే ధరల విధానం విజయవంతమవుతుందని శ్రీమతి గాంధి అన్నారు.

సమాజంలోని కొన్ని వర్గాలు అక్రమంగా ఇతర వర్గాలను దోపిడీ చేయకుండా చూడాలని ఆమె అన్నారు.

ధరల పెరుగుదల జరిగేది భారతదేశం ఒక్క చోటే కాదని, ఇతర దేశాలలోకూడా ఉన్నదని, అయితే భారత్‌లోని తక్కువ జీవనప్రమాణాల దృష్ట్యా ఇక్కడి ధరల పెరుగుదల చాలా ఇబ్బందిగా ఉన్నదని ఆమె అన్నారు.

మన ప్రణాళిక పరిమాణం దేశంలో ఉన్న వనరులకంటే పెద్దదని, కాని ప్రజల అవసరాలను తీర్చదగినంత పెద్దదిగా లేదని, అందువల్ల ధరల ఒత్తిడులు అనివార్యమని సభ్యులు దీనిని రాజకీయ సమస్య చేయరాదని ఆమె కోరారు.

విదేశీ బ్యాంకులు జాతీయం చేయాలన్న కొందరు సభ్యుల సూచనను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, జాతీయకరణకు తమ ప్రభుత్వం భయపడడం లేదని, అన్నారు. అయితే ఉత్పత్తిపై కంట్రోలు ఉండడానికి పిలుగా ప్రభుత్వరంగం విస్తరణ వంటి విధాన లక్ష్యాలతో దీనిని ముడిపెట్టవలసి ఉందని ఆమె అన్నారు.

అభివృద్ధిని శీఘ్రతరం చేయడానికి ఉద్యోగావకాశాలు పెంపొందించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని ఆమె చెప్పారు. రాయన్న అయిదేండ్లలో దారిద్ర్య బాధ సవాలును తీవ్రముగా ఎదుర్కొనవలసి ఉన్నదని, ఇతర పథకాలనుంచి మళ్లించే వనరులన్నీ ప్రభుత్వం పథకాలు నిర్వహించలేదని ఆమె అన్నారు.

ఉద్యోగావకాశాల కల్పన సమస్యను గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ ధరల వలెనే ఈ సమస్యకూడా ప్రపంచంలోని పెక్కు ప్రాంతాలలో వ్యాపించి ఉన్నదని, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి మందంగా ఉండడం దాని కొక కారణమని ఆమె అన్నారు.

తూర్పు పాక్‌లో దారుణాలను నిల్పివేసేందుకు చర్యలు

అమెరికా ప్రభుత్వానికి సెనెటర్ కెన్నెడి విజ్ఞప్తి

న్యూయార్క్, ఏప్రిల్ 2 తూర్పు పాక్‌లో ప్రజలపై జరుగుతున్న హత్యాకాండ, ముఖ్యంగా తరుగుబాటుదారులు అనుకున్నవారు, మేధావులను హత్యచేయబడుతున్న ఖండించి వీటిని నిలిపివేయుటానికి అమెరికా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని అమెరికా సెనెట్ సభలో శ్రీ ఎడ్వర్డ్ కెన్నెడి విజ్ఞప్తి చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో పాక్ సైనికులు చర్యలవలన అక్కడి క్షామం ఏర్పడుతుందనీ, వ్యాధులు వ్యాపిస్తాయనీ గూడా సెనెట్ కెన్నెడి అందోళన వెలిబుచ్చారు. అమెరికాలో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించి తూర్పు పాకిస్తాన్‌లో అమెరికా ఆయుధాలను సైనిక సామగ్రిని పాక్ వినియోగిస్తున్నది కాబట్టి ఈ దారుణాలను నిలిపివేయుటంలో బాధ్యత అమెరికాకు వున్నది అని శ్రీ కెన్నెడి అన్నారు.

అమెరికా సెనెట్‌లో విదేశవ్యవహారాల ఉప సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ కెన్నెడి వ్యవహరించారు.

తూర్పు పాకిస్తాన్‌లోని రాజకీయ, మానవతా సమస్యలు క్లిష్టమైనవని సెనెటర్ కెన్నెడి తమ ప్రసంగంలో అన్నారు.

అయితే ఈ హత్యాకాండను ఖండించవలసిన బాధ్యత అమెరికా ప్రభుత్వానిదేనా? అక్కడ పోరాటంలో గాయపడిన పౌరులు ఒక్క అమెరికా అందోళనలనైన ఆపగలుగుతారేమో అని అయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితి వల్ల అమెరికా పౌరులపై జరుగుతున్న అందోళన దృష్ట్యా అమెరికా ప్రభుత్వం ఏదో చర్య తైనా తీసుకోవలసినదనీ ఆశాభావం వ్యక్తంచేశారు.

ఉద్యోగులకు తిరిగి తాత్కాలిక సహాయం మంజూరు అసంభవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: పలువ సంఘం విజ్ఞప్తి అందిన ప్రభుత్వం ఒక నిర్ణయం చేసేలోగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు మళ్లీ తాత్కాలిక సహాయం చేయాలన్న విజ్ఞప్తిని కేంద్ర రెవెన్యూ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణశుక్లా నేడు తిరస్కరించారు.

లోక్‌సభలో శ్రీ ఎస్. ఎం. బెర్నీ చేసిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ ఇది వరకే మంజూరు చేసిన తాత్కాలిక సహాయం మొత్తాన్ని పెంచడానికిగాని, మరొక విడత తాత్కాలిక సహాయం చేయడానికిగాని అవకాశం లేదని మంత్రి అన్నారు.

రెండవసారి తాత్కాలిక సహాయం చేయాలని ఉద్యోగులలో కొంతమంది కోరుతున్నారు, గాని అధిక సంఖ్యాకులు మాత్రం లోగడ మంజూరు చేసిన మొత్తాన్ని తీసుకున్నారని మంత్రి అన్నారు.

రెండవ వేతన సంఘం వలనే మూడవ వేతన సంఘం కూడా రెండు సంవత్సరాలలో తమ నివేదికను సమర్పించగలదని ప్రభుత్వం అశిస్తున్నట్లు శ్రీ శుక్లా అన్నారు.

పెంచుసారి కరువుభత్యం పెంచిన తరువాత జీవన వ్యయసూచికి 10 పాయింట్లు పెరుగలేదని పెరిగితే కరువుభత్యం కూడా పెరుగుతుందని శ్రీ కల్యాణసుందరం ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

ఉద్యోగుల సంఘాలు ఒకే వ్యక్తిని ఎన్నుకొన్నట్లయితే అతడిని వేతన సంఘంలో సభ్యుడుగా నియమించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు శ్రీ శుక్లా అన్నారు.

దేశోద్ధారకుని 33వ వర్ధంతి

హైదరాబాద్, ఏప్రిల్ 2: దేశోద్ధారక విశ్వదాత కళాప్రపూర్ణ శ్రీ కాళీపాటి నాగేశ్వరరావు పంతులుగారి 33 వ వర్ధంత్యుత్సవము విరోధికృతనామ సంవత్సర చైత్ర శుద్ధ ద్వాదశి బుధవారం ఏప్రిల్ ఏడవ తేదీ సాయంత్రం ఆరు గంటలకు జవిర్‌బాగ్‌లోని ఆంధ్రక్షత్రిక కార్యాలయంలో జరుగును.

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. జె. వి. నరసింగరావు సమావేశానికిఅధ్యక్షత వహిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. రావాడ సత్యనారాయణ డా. రాయప్రోలు సుబ్బారావు, ప్రభుత్వ ప్రధాన వ్యాయవాది శ్రీ గొల్లపూడి వెంకట్రామ ఆస్త్రిగారలు ప్రసంగిస్తారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 14

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1971 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well-qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964 and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with seperate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 3rd May, 1971 (17th May, 1971 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Six posts at S. No. 4 permanent. Post at S. No. 12 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 9 and 15 temporary but likely to be made permanent. Posts at S. Nos. 1, 2, 5, 6, 7, 14, 16, 17, 18 and 19 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 3 and 10, and 13 posts at S. No. 4 temporary but likely to continue. Post at S. No. 13 temporary but likely to continue on year to year basis. Posts at S. No. 8 temporary but likely to continue on long term basis. Post at S. No. 11 temporary.

One post at S. No. 7 reserved for Scheduled Castes candidates if available, otherwise to be treated as unreserved.

One post at S. No. 10 reserved for Scheduled Castes candidates and one post at S. No. 16 reserved for Scheduled Tribes candidates. Two posts at S. No. 4 reserved for Scheduled Castes candidates, failing which for Scheduled Tribes candidates. These posts are not to be treated as unreserved; if suitable candidates belonging to these communities are not available.

Posts at S. Nos. 11, 12 and 19 reserved for Scheduled Castes candidates. Post at S. No. 15 reserved for Scheduled Tribes candidates. Candidates belonging to Scheduled Castes/Scheduled Tribes need only apply for these posts.

1. Two Superintending Engineers (Civil), General Reserve Engineer Force, Border Roads Development Board, Ministry of Parliamentary Affairs, Shipping & Transport. Pay Rs. 1300—60—1600—100—1800. Age 40 years and below. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent qualification. (ii) About twelve years' experience as Civil Engineer in Class I and II posts, or in equivalent posts out of which five years should be as Executive Engineer or in posts carrying equivalent responsibilities.

2. One Senior Scientific Officer, Grade II, Directorate General of Inspection, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class degree in Textile or Rubber Technology of a recognised university or equivalent. (ii) About two years' experience in research and design and development/inspection quality control in rubber or textile technology.

3. One Chemical Engineer, Integrated Training Centre, Nilokheri, Ministry of Industrial Development & Internal Trade. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950, Age 35 years and below. Qualifications essential (i) Degree in Chemical Engineering/Technology, or M.Sc. degree in Chemistry of a recognised university or equivalent. (ii) About three years' practical experience connected with the manufacture or developmental problems of chemical industries.

4. Nineteen Assistant Engineers (Civil), Municipal Corporation of Delhi. Pay Rs. 350—25—500—30—590—EB—30—600—EB—30—830—35—900. Age 30 years and below. Relaxable for Government servants and employees of the Municipal Corporation of Delhi. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent. (ii) Two years' professional experience.

5. One Civil Hydrographic Officer, Indian Navy, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 30 years and below. Qualifications essential (i) Second class degree in Engineering or second class Master's degree in Mathematics or Geography or Geophysics of a recognised university or equivalent (Must have studied Mathematics as one of the subjects in the Intermediate/Higher Secondary Examination in all cases). (ii) About two years' experience in surveying/chart or map compilation. Or Pass in the Final Examination of the Institution of Surveyors in Sub-division 1(b)—Hydrographic Surveying.

6. One Junior Scientific Officer, Naval Physical & Oceanographic Laboratory, Naval Base, Cochin, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: Second class degree in Telecommunication Engineering. Or Second class Master's degree in Physics with Electronics as special subject of a recognised university or equivalent.

7. Three Senior Technical Assistants, Directorate of Coordination (Police Wireless), Ministry of Home Affairs. Pay Rs. 325—15—475—EB—20—575 Age 30 years and below. Qualifications essential: Degree in Telecommunication Engineering of a recognised university or its equivalent. Or Degree in Science with Physics and Mathematics as subjects followed by a post-graduate diploma in Telecommunication Engineering of a recognised university/institute or its equivalent. Or Diploma in Radio Engineering or Telecommunication of a recognised institute with about three years' experience in a large Government or commercial concern.

8. Two Senior Research Officers, Office of the Registrar General of India, Ministry of Home Affairs. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Statistics or in Mathematics/Economics/Commerce (with Statistics) of a recognised university or equivalent. Or Degree of a recognised university with Mathematics/Statistics/Economics as a subject and a recognised diploma obtained after at least two years' post-graduate training in Statistics. (ii) About five years' experience in statistical work/investigation/research in recognised institutions or Government departments including preferably about three years' experience in field methods of collection of vital statistics.

9. One Research Officer (Scientific Research), Planning Commission. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Second class Master's degree in Statistics/Mathematics of a recognised university. (ii) About three years' practical experience in industry, research institutions, laboratories or Government departments, in planning and development work connected with industry.

10. Two Economic Investigators, Grade I, Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Community Development & Cooperation). Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Mathematics, Statistics or Economics of a recognised university or its equivalent. (ii) About two years' experience in handling statistical work or economic investigation or both, preferably in the field of community development.

11. One Senior Investigator (Economics), Ministry of Petroleum & Chemicals and Mines & Metals, Department of Petroleum & Chemicals. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Economics or Commerce of a recognised university or equivalent. (ii) About two years' experience of economic research/investigation.

12. One Deputy Director (Marketing), Directorate of Oilseeds Development, Hyderabad, Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Agriculture). Pay Rs 700—40—1100—30/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Master's degree in Agriculture/Agricultural Economics/Economics/Commerce of a recognised university or equivalent. (ii) About five years' experience in the field of agricultural marketing including cooperative marketing.

13. One Lecturer in Geology, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 400—30—640—EB—40—800 plus other allowances as admissible in Nepal. Age 35 years and below. Qualifications essential (i) Second class Master's degree in Geology of a recognised university or equivalent. (ii) About five years' teaching experience.

14. One Junior Scientific Officer, Naval Physical & Oceanographic Laboratory, Naval Base, Cochin, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: Second class Master's degree in Applied Physics with Instrumentation as a special subject. Or Degree in Instrumentation of a recognised university or equivalent.

15. One Lecturer in History, D. M. College, Imphal, Government of Manipur. Pay Rs. 350—30—500—EB—30—680—EB—35—925. Age 30 years and below. Qualifications essential (i) Second class Master's degree in History of a recognised university or equivalent. (ii) About three years' teaching experience.

16. Two Senior Tutors, College of Nursing, New Delhi, Directorate General of Health Services. Pay Rs. 370—20—450—25—475. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Nursing of a recognised university or equivalent. (ii) Registered as a Nurse and Midwife. (iii) About five years' experience in Nursing of which three years should be either in public health teaching or nursing service.

17. One Assistant Professor of Psychiatry, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of Central Health Service, Class I. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 plus special pay of Rs. 100 p.m. Age 45 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree qualification in Psychiatry i.e., M.D. with Psychiatry, M.R.C.P. with Psychiatry, D.P.M. or equivalent. (iii) About three years' experience as a Lecturer or in an equivalent teaching post in Psychiatry in a medical college/teaching institute after the requisite post-graduate degree qualification.

18. One Physician, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Specialists' Grade of Central Health Service, Class I. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age 45 years and below. Qualifications essential (i) Same as (i) in item 17 above. (ii) Post-graduate qualifications in Medicine e.g., M.D., M.R.C.P., Ph.D. (Med.), M.Sc. (Medical), M.Sc. (Medicine Nagpur) or L.Med. Dublin or equivalent. (iii) For post-graduate degree holders, at least three years' and for diploma holders, at least five years' work in a responsible position connected with the speciality.

19. One Demonstrator, Armed Forces Medical College, Poona, Ministry of Defence. Pay Rs. 335—15—425 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Age preferably below 40 years. Qualifications essential: Same as (i) in item 17 above.

CORRIGENDUM

One Lecturer in Psychology, Government Degree Colleges, Tripura, Government of Tripura. Reference item 19 of Commission's Advertisement No. 10, published on 6-3-1971. It is notified for general information that the number of posts has since increased to two. Other conditions remain unchanged. Closing date for receipt of applications from candidates extended up to 3-5-1971 (17-5-1971 from candidates abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Those who have already applied need not apply again.

560 (i)/71



కనరా స్ప్రింగులు దృఢంగా వుంటాయి

-ఎందుకంటే మాకు అవసరమైన ఉక్కు మిశ్రమాన్ని మేమే తయారు చేసుకుంటున్నాము

కనరా స్ప్రింగులు పటిష్టంగా, శక్తివంతంగా వుంటాయి. దిగుమతి చేసిన ఉక్కుతో చేయబడిన స్ప్రింగులకంటేను యివి ఎక్కువ వీల్లు మన్నుతాయి. అమెరికను లేక ఐరోపియను రాజవీధులలాగ సమంగా వుండని అంటే ఎగుడు దిగుడుగా, ఎత్తు పల్లాలుగా వున్న రోడ్లు, ప్రదేశాలలో వెళ్తున్నప్పుడు శిక్షను అనుభవించడానికే అవి తయారు చేయబడ్డాయి.

కనరా వర్క్‌షాపులలో మాకు అవసరమైన మేలైన ప్రత్యేకమైన ఉక్కు మిశ్రమాన్ని మేమే తయారుచేసుకుంటాము. అందుకే ఈ స్ప్రింగులు శ్రేష్ఠంగా, ఎటువంటి కుదింపులనైనా ఓర్చుకోగలిగి వుంటాయి. స్ప్రింగులు తయారుచేసే పరిశ్రమను 1942లో మేమే ప్రప్రథమంగా స్థాపించాము. అప్పట్నుంచీ ఈ పరిశ్రమలో మాదే అగ్రస్థానం.

ది కనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
కొడియల్‌బైల్, మంగళూరు-3.

CW-5075

సర్కస్ చరిత్రలోనే అపూర్వము, కుతూహలావాయకమైన ప్రదర్శన

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

గుడివాడ బస్‌స్టాండు వద్ద

నేడే రాత్రి 8 గంటలకు (ఒక్క ఆట మాత్రమే)

బ్రహ్మాండమైన ప్రారంభం!

71 తేది నుండి రోజూ 2 ఆటలు సా. 6—45 రా. 10 గంటలకు

పరిచయం

* మిస్టర్ యూనివర్శ్ బిరుదాంకితులు మిస్టర్ మనోహర్ జక్‌పే వెయిట్ లిఫ్టింగ్, అనర్హతమైన కండర ప్రదర్శన.
* మిస్ సర్కస్ గ్లామర్ గరల్ సర్కస్ రంగంలో సమ్మోహ్యంగాని ఎముకలే లేవనేట్లు చేసే సాహసిక ఫీట్లు
* నక్షత్రాలతో మిల మిల మెరిసే వరిసంలలో దివినుండి భువికి దిగి వచ్చిన కలువ కన్నెలు.
* డిర్ డెవిల్ గ్లామర్ గరల్ చేయు 40 అడుగుల జీవు జంపు.

ఏమగు సైకిల్ త్రొక్కుట మొదలగునవి.

రేట్లు: పెద్దలకు: స్పెషల్ రు. 4/—, 1 వ క్లాసు రు. 3 —, 2 వ క్లాసు రు. 2/— గ్యాలరీ రు. 1/—. 10 ఏళ్ల లోపు పిల్లలకు కన్సెషన్ రేట్లు. స్పెషల్ రు. 2 , 1వ క్లాసు రు. 1—50, 2వ క్లాసు రు. 1 గ్యాలరీ రు. 0—60.

స్పెషల్, 1వ క్లాసుకు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

విజయవంతమైన 2 వ వారం!

నేడు ప్రారంభం: విజయవాడ .... శేష్ మహల్

జల్‌బిన్ మచ్చిలీ నృత్య బిన్ బిజిలీ

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: శ్రీకాంత్ ప్రసాద్ దర్శకత్వం: వి. శాంతారాం సంగీతం: మన్నాడే

తిరుమలలో కొత్త అధిగృహం

ముఖ్యమంత్రి చేతే ప్రారంభోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 2 : తిరుమలలో శ్రీ వేంకటేశ్వర అతిథి గృహానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. అయిదు లక్షల రూపాయల వ్యయముతో ఈ అతిథి గృహం ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. పవిత్ర స్థలంలో పరిశుభ్రం ఏర్పాట్లు అమలు జరుపుతూ ప్రశాంత వాతావరణాన్ని కాపాడుతున్నందుకు దేవస్థానం అధికారులను ముఖ్యమంత్రి ప్రశంసించారు. వెంకటేశ్వరునికి సాలుకు ఆరుకోట్ల రూపాయల రాబడి ఉన్నదన్నారు.

దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రంగరాజు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ చంద్రమౌళి రెడ్డి నివేదిక చదివారు. రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి కూడా సభకు హాజరయినారు. ధర్మకర్తల సంఘం సభ్యుడు శ్రీ కె. పిర్యయ్యనాయుడు వందనసమర్పణ చేశారు.

నల్గొండ జిల్లా తెలంగాణా ప్రజాసమితి

హైదరాబాద్, ఏప్రిల్ 2: నల్గొండ జిల్లా ప్రజాసమితికి కొత్తగా ఏకగ్రీవంగా ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షులు, శ్రీ హన్. గోపాలరెడ్డి , శ్రీ ఆవంచ గోపాలరావు ఉపాధ్యక్షులు, శ్రీ కె. జితేంద్రరెడ్డి ప్రధాన కార్యదర్శి, శ్రీ దామోదరరెడ్డి కార్యదర్శి, శ్రీ రమణారెడ్డి కార్యదర్శి , శ్రీ కర్నాటి రత్నయ్య కోశాధికారి. 18 మంది కార్యవర్గం సభ్యులుగా ఎన్నికయినారు.

లోక్‌సభలో ప్రజాసమితి సభ్యుడు సత్యనారాయణరావుపై ఫిర్యాదు

హక్కులతీర్మానంతేనున్నట్లు లక్ష్మీకాంతమ్మ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : తెలంగాణా, ఆంధ్ర సభ్యుల మధ్యగల వైమనస్యాలు నిన్న లోక్ సభ నుంచి లాబీలలోనికి వ్యాపించాయి.

రాష్ట్రపతి ప్రసంగంపై నిన్న లోక్ సభలో జరిగిన చర్చలో మాట్లాడుతూ, రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న ఆంధ్రులు తెలంగాణా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణా ప్రజాసమితి సభ్యుడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే చెప్పినప్పుడు ఆయనకు ఆంధ్ర ప్రాంతం సభ్యులు అభ్యంతరం చెప్పారు.

అనంతరం శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కొత్త కాం—ఖమ్మం) సభలో ఒక ఫిర్యాదు చేస్తూ, మధ్యాహ్న భోజన విరామం సమయంలో తెలంగాణా ప్రజాసమితి సభ్యుడు శ్రీ ఎం.సత్యనారాయణరావు సెంట్రల్‌హాలులో తమను బెదిరించినట్లు చెప్పారు. ఆయన తమతో ఇలా అన్నట్లు ఆమె చెప్పారు : అభ్యంతరం చెప్పడానికి మీకు ఎంత ధైర్యం ? మీరు హైదరాబాదు ఎలా వస్తారో చూస్తాను; ఈ బెదిరింపుపై తాము హక్కుల తీర్మానాన్ని కూడా ప్రతిపాదించగలమని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ చెప్పారు.

తెలంగాణాకు చెందిన సమైక్యవాదులు, ప్రత్యేక రాష్ట్రవాదులు, పరస్పరం కేకలు వేసికొన్నందున సభలో చర్చ సరళ 15 నిమిషాలు స్థైగా అగిపోయింది.

తెలంగాణా నుంచి ఎన్నికైన కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. రామగోపాల్ రెడ్డి ఎన్నికలతో తెలంగాణా ప్రజాసమితి సభ్యులాన్ని అడ్డగించి, సమితి వాయిదుల గత చర్చల వివరిస్తూ తమ ప్రసంగాన్ని ప్రారంభించారు. శ్రీ రెడ్డి చెప్పిన అంశాలు వివరాలు, ఇతర విషయాలను సమితి సభ్యులు ఇచ్చారు పదే పదే నినాదాలు చేశారు.

సభ్యులు అడుపులో పెట్టడానికి ఉప సభాపతి శ్రీ ఆర్. జె. స్పెల్ ప్రయత్నిస్తున్న సమయంలో, సమితి సభ్యులు చేసిన ఒక వ్యాఖ్యపై శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఆగ్రహం చెంది, తెలుగు భాష మాట్లాడే ప్రజల సమైక్య రాష్ట్ర సాధనకు తెలంగాణా ప్రజలు చేసిన త్యాగాలను పేర్కొన్నారు.

సభ్యుల మధ్య జరిగిన వాగ్వివాదం నీతి కార్యాలు చేయరాదని ఉప సభాపతి అదేశించి,మరోసభ్యునిమాట్లాడవలసిందిగా కోరారు.

పత్రికలలోని వ్యాపార ప్రకటనలపై పన్ను విధించే ప్రతిపాదన

సమాచార శాఖ తన అభిప్రాయాన్ని ఆర్థిక శాఖకు తెలిపినట్లు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : పత్రికలలో ప్రచురిత మయ్యే వ్యాపార ప్రకటనలపై పన్ను విధించాలన్న ప్రతిపాదనపై తమ శాఖ అభిప్రాయాన్ని ఆర్థిక శాఖకు పంపినట్లు లోక్ సభలో సమాచార శాఖా మంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు చెప్పారు. అయితే ఆ అభిప్రాయ స్వభావాన్ని వెల్లడించడానికి ఆమె నిరాకరించారు.

శ్రీ అనంతరావ్ పాటిల్, శ్రీ ఎం. మదన్ అడిగిన ప్రశ్నకు శ్రీమతి శతపథి ఇదులు చెప్పుతూ పై విధంగా చెప్పారు.

పెద్ద వార్తా పత్రికలవారు అనుసరిస్తున్న నిర్బంధ విధానాలవల్ల దెబ్బతింటున్న పత్రికలకు సహాయంగా పుటలను బట్టి ధరల నిర్ణయాన్ని తిరిగి అమలు చేస్తారా అని శ్రీ పాటిల్ ప్రశ్నించారు.

శ్రీమతి శతపథి జవాబిస్తూ గోలక్‌నాథ్ , కేసులో సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా పేజీలను బట్టి ధరలు నిర్ణయించే పథకాన్ని అమలు జరపడానికి వీలు లేకుండా ఉన్నదని చెప్పారు.

శ్రీ మోహన్ ధారియా మాట్లాడుతూ ప్రయివేట్‌వర్గాలనుంచి పత్రికలు వ్యాపార ప్రకటనల ద్వారా సాలీనా సుమారు రు 35. కోట్లు పొందుతున్నాయనీ, ప్రభుత్వ ప్రకటన ద్వారా పత్రికలకు వచ్చే ఆదాయం రు.3.5 కోట్లు మాత్రమేనని అన్నారు. ప్రయివేట్ ప్రకటనలపై ఈ పన్ను విధించకపోతే, పెద్ద పత్రికల గుత్త విధానాన్ని, ప్రభుత్వంవిధంగా ఆదుపులో పెట్టగలదని ప్రశ్నించారు. ఈ విషయంలో అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించడానికి గల ప్రతిబంధకాలేమిటని కూడా ఆయన అడిగారు.

శ్రీమతి శతపథి సమాధానమిస్తూ, కొత్త పరిస్థితిలో ఈ విషయాన్ని పరిశీలించవలసి ఉంటుందన్నారు.

ఆంతకు ముందు శ్రీ అనంతరావ్ పాటిల్ అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ పెద్ద పత్రికల పోటీవల్ల కొన్ని ప్రాంతాలలో చిన్న, మధ్య తరహా పత్రికలు ఇబ్బందులను ఎదుర్కోవచ్చునని, అందువల్ల న్యూస్ ప్రింట్ కేటాయింపు, ప్రింటింగ్ యంత్రాల దిగుమతి, ప్రభుత్వ ప్రకటనల ప్రచురణలకు చిన్న మధ్య తరహా పత్రికలకు ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు.

సి.ఆర్.పి.సి. బిల్లు

రాజ్యసభచే సంయుక్త పరిశీలక సంఘానికి నివేదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: 1970 క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ బిల్లును సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించడానికి రాజ్యసభ నిన్న అంగీకరించింది.

సి. ఆర్. పి. సి కెక్కు సవరణలు జరిగినందువల్ల సమగ్రమైన బిల్లును తేవాలి అందుకు సంబంధించిన చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం సంకల్పించినదని హోంశాఖ సహాయమంత్రి శ్రీ రాజ్ నివాస్ పిల్లా బిల్లును ప్రతిపాదిస్తూ అన్నారు. బిల్లును పార్లమెంటు సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించాలని ఆయన సిఫార్సు చేశారు.

అయితే దీనిపై సభలో చర్చ జరగలేదని జనసంఘం సభ్యుడు శ్రీ నిరుపమ్ శర్మ సూచించగా సభవారు అంగీకరించారు.

నశీంఎంటర్‌ప్రైసెస్ సమర్పించు లలితాఆర్ట్స్‌వారి

ఆంధ్రప్రేక్షకలోకాన్ని అలరిస్తున్న

5 వ వారం

మూగప్రేమ

నిర్మాత: ఎన్.ఎన్.భట్ దర్శకత్వం జి.రామినీడు

లక్ష్మీ ఫిలింస్ (LAKSHMI)